ఆంధ్రప్రదేశ్ & తెలంగాణ లో
మీకు నిజం రాసే ధైర్యం ఉందా?
అందుకు
వార్త సంధ్య మీ వేదిక!
రండి — ప్రజల గళంగా,
నిజం కోసం మాతో కలవండి.
ఇప్పుడే రిపోర్టర్ గా చేరండి
vaarthasandhya@gmail.com

RNI TGTEL/25/A5065

vaartha sandhya
# వార్త సంధ్య
తెలుగు దిన పత్రిక
నిజం నిర్భయంగా మీ ముందుకు



VAARTHA SANDHYA , CM NEWS TV

Published From : Rangareddy e - paper.vaarthasandhya.com సంపుటి : 01 సంచిక : 112 గురువారం 09 - 04 - 2026 ఎడిటర్ : సెగ్గెం కిరణ్ కుమార్ పేజీలు : 08 వెల : 6/-

Published From : Rangareddy e - paper.vaarthasandhya.com VOLUME : 01 Issue : 112 Thursday 09 - 04 - 2026 Editor : Seggem Kiran Kumar Pages : 08 Price : 6/-

# పనితీరుతో హైడ్రాకు జాతీయ ఖ్యాతి

- చెన్నైలోనూ అమలుకు సీఎండీఏ ఆసక్తి!
- హైడ్రా పనితీరుపై చెన్నై మెట్రోపాలిటన్ అథారిటీ ప్రశంసలు
- చెన్నైలో వరదల నివారణకు హైడ్రా మోడల్‌పై అధికారుల ఆసక్తి
- అమీర్‌పేట, ప్యాట్నీ నాలాల విస్తరణ పనుల పురోగతిని చెన్నై అధికారులకు వివరించిన రంగనాథ్
- ఖానామెట్‌లో తాజాగా రూ.1200 కోట్ల విలువైన భూమిని కాపాడిన హైడ్రా

HYDRAA

**వార్త సంధ్య, హైదరాబాద్, ఏప్రిల్ 08 :**
హైదరాబాద్‌లో ప్రభుత్వ ఆస్తుల పరిరక్షణ, నాలాల పునరుద్ధరణ కోసం తెలంగాణ ప్రభుత్వం ఏర్పాటు చేసిన 'హైడ్రా' (హైదరాబాద్ డిజాస్టర్ రెస్పాన్స్ అండ్ అసెట్ ప్రొటెక్షన్ ఏజెన్సీ) పనితీరు జాతీయ స్థాయిలో ప్రశంసలు అందుకుంటోంది. హైదరాబాద్ నగరంలో హైడ్రా చేపడుతున్న చర్యలను ఆదర్శంగా తీసుకుని, తమ నగరంలో వరదల నివారణకు వినియోగించుకోవాలని చెన్నై మెట్రోపాలిటన్ డెవలప్‌మెంట్ అథారిటీ (సీఎండీఏ) ఆసక్తి చూపుతోంది. ఈ మేరకు సీఎండీఏ ఉన్నతాధికారుల బృందం ఒకటి హైదరాబాద్‌లో పర్యటించి, హైడ్రా కార్యకలాపాలను అధ్యయనం చేసింది. ఈ ప్రశంసలకు తగ్గట్టుగానే హైడ్రా తన దూకుడును కొనసాగిస్తూ నగరంలో మరో భారీ ఆపరేషన్‌ను - మిగతా 2 లో

హరీశ్ రావు బహిరంగసభకు
# అనుమతుల రద్దు



- గొల్లపల్లి రిజర్వాయర్ నిర్మాణానికి వ్యతిరేకంగా రైతుల నిరసన
- రైతులకు మద్దతుగా రేపు హరీశ్ రావు బహిరంగ సభ
- సభకు తొలుత అనుమతి ఇచ్చి, తాజాగా రద్దు చేసిన ప్రభుత్వం
- హైకోర్టును ఆశ్రయిస్తామన్న నిరంజన్ రెడ్డి

**వార్త సంధ్య, హైదరాబాద్, ఏప్రిల్ 08 :**
వనపర్తి జిల్లా రేవల్లి మండలంలో గొల్లపల్లి రిజర్వాయర్ నిర్మాణానికి వ్యతిరేకంగా గత 100 రోజులుగా సాగుతున్న రైతుల పోరాటం ఉద్రిక్తంగా మారింది. - మిగతా 2 లో




మెట్రో రైల్లో ప్రయాణించిన
## మంత్రి జూపల్లి

- ఎర్రమంజిల్ స్టేషన్‌లో మెట్రో రైల్ ఎక్కిన జూపల్లి
- తోటి ప్రయాణికులతో కలిసి నిలబడే ప్రయాణించిన మంత్రి
- అందరితో ఓపికగా ఫొటోలు దిగిన జూపల్లి

# ఇరాన్‌లో పాలన మారింది

- అమెరికా అధ్యక్షుడు డొనాల్డ్ ట్రంప్
- ఇక కలిసి పనిచేస్తాం
- ట్రూత్ సోషల్‌లో ట్రంప్ తాజా పోస్ట్.. ఇరాన్‌పై కీలక ప్రకటన
- ఇరాన్ ఇకపై యురేనియం శుద్ధి చేయదని వెల్లడి
- అణు ధూళిని తవ్వి తొలగించేందుకు ఇరాన్ కు సాయం చేసేస్తామని ప్రకటన
- తమ స్పేస్ ఫోర్స్ ఉపగ్రహాలు ఇరాన్ పై ఓ కన్నేసి ఉంచాయని వ్యాఖ్యలు




**వార్త సంధ్య, ఢిల్లీ, ఏప్రిల్ 08 :**
అమెరికా అధ్యక్షుడు డొనాల్డ్ ట్రంప్ ఇరాన్‌పై సంచలన వ్యాఖ్యలు చేశారు. ఇరాన్‌లో అత్యంత ఫలవంతమైన రీతిలో పాలన మార్పు జరిగిందని, ఆ దేశంతో కలిసి పనిచేయడానికి సిద్ధంగా ఉన్నామని ప్రకటించారు. తన సోషల్ మీడియా ప్లాట్‌ఫామ్ అయిన 'ట్రూత్ సోషల్' వేదికగా ఆయన ఈ మేరకు ఒక పోస్ట్ చేశారు. ఇరాన్ ఇకపై యురేనియం శుద్ధి చేయదని ట్రంప్ తన పోస్టులో స్పష్టం చేశారు. భూమిలో లోతుగా పాతిపెట్టిన అణు ధూళిని తవ్వి తొలగించేందుకు ఇరాన్‌కు అమెరికా సహాయం చేస్తుందని తెలిపారు. ఇరాన్ ప్రస్తుతం అత్యంత కచ్చితమైన శాటిలైట్ నిఘాలో ఉందని, దాడి జరిగిన నాటి - మిగతా 2 లో

## నేడే కేరళ, అసోం, పుదుచ్చేరిలో అసెంబ్లీ ఎన్నికలు




- పోలింగ్‌కు సర్వం సిద్ధం
- అసోం, కేరళ, పుదుచ్చేరిలో గురువారం ఒకే విడత అసెంబ్లీ ఎన్నికల పోలింగ్
- మూడు ప్రాంతాల్లో కలిపి 6.1 కోట్లకు పైగా ఓటర్లు తమ ఓటు హక్కు వినియోగం
- అసోంలో వరుసగా మూడోసారి గెలుపుపై బీజేపీ ధీమా
- కేరళలో అధికారాన్ని నిలబెట్టుకోవాలని పినరయి విజయన్ సర్కార్ పోరాటం
- పుదుచ్చేరిలో ఐదోసారి సీఎం పీఠంపై ఎన్. రంగస్వామి కన్ను

## తమిళనాడులో ఈసీ కొరడా




- సీఎస్‌పై బదిలీ వేటు, కొత్త సీఎస్‌గా సాయికుమార్
- తమిళనాడు అసెంబ్లీ ఎన్నికల ముందు ఈసీ కీలక చర్యలు
- ప్రస్తుత సీఎస్ మురుగానందంపై వేటు, కొత్త సీఎస్‌గా ఎం. సాయికుమార్
- డీవీఏసీ చీఫ్‌గా సీనియర్ ఐపీఎస్ సందీప్ మిట్టల్ నియామకం
- బదిలీ అయిన అధికారులకు ఎన్నికల విధులు వద్దని స్పష్టం
- నిష్పక్షపాత ఎన్నికల కోసమే ఈ చర్యలని తెలిపిన ఈసీ

## హైదరాబాద్‌లో యువకులను 100 మీటర్లు ఈడ్చుకెళ్లిన కారు




- ముగ్గురి మృతి
- సాగర్ రోడ్డు హస్తినాపురం వద్ద రోడ్డు ప్రమాదం
- నడిచి వెళుతున్న యువకుడిని, బైక్ మీద వెళుతున్న ఇద్దరిని ఈడ్చుకెళ్లిన కారు

# ఏపీలో ఈ-బస్సులు




- సీఎం చంద్రబాబు కీలక ఆదేశాలు
- ఆర్ అండ్ బీ, రవాణా శాఖలపై సీఎం చంద్రబాబు సమీక్ష
- రాష్ట్రాన్ని గుంతలు లేని రోడ్లుగా మార్చాలని ఆదేశం
- భౌగోళిక పరిస్థితులకు అనుగుణంగా రోడ్ల నిర్మాణం జరగాలి
- తక్కువ ఖర్చుతో ప్రజా రవాణాకు ఎలక్ట్రిక్ బస్సులు





వచ్చే ఏడాది
## నా పాదయాత్ర

- వైసీపీ అధినేత జగన్
- దోచుకో.. పంచుకో.. తినుకో సిద్ధాంతంతో కూటమి ప్రభుత్వం పనిచేస్తోందన్న జగన్
- రెండేళ్లలో చంద్రబాబు రూ. 3.52 లక్షల కోట్ల అప్పు చేశారని ఆరోపణ
- గ్రామీణ ఆర్థిక వ్యవస్థను నాశనం చేశారని మండిపాటు

# రోడ్ల నిర్మాణంతోనే జాతి నిర్మాణం, ఆర్థిక ప్రగతి

- ఆంధ్రప్రదేశ్ ముఖ్యమంత్రి చంద్రబాబు
- ఆర్థికానికి ఊతమిచ్చేలా రహదారుల నిర్మాణం జరగాలి
- రాష్ట్రంలో ఆర్థిక కార్యకలాపాలకు ఊతమిచ్చేలా రహదారుల నిర్మాణం
- పోర్టులను అనుసంధానిస్తూ ఈస్ట్-వెస్ట్ కారిడార్ అభివృద్ధికి ప్రణాళికలు
- గోదావరి పుష్కరాల్లోపే రోడ్ల మరమ్మతులు పూర్తి చేయాలని ఆదేశం
- తక్కువ రవాణా వ్యయం కోసం ఈవీ బస్సుల వినియోగం పెంచాలని సూచన
- ప్రధాన నగరాలకు ఔటర్ కారిడార్ల ఏర్పాటుపై అధ్యయనం చేయాలని నిర్దేశం
- రోడ్లు భవనాలు, రవాణాశాఖపై సీఎం చంద్రబాబు సమీక్ష




**వార్త సంధ్య, అమరావతి, ఏప్రిల్ 08 :**
రాష్ట్రంలోని వివిధ ప్రాంతాల్లో ఆర్థిక కార్యకలాపాలకు ఊతమిచ్చేలా జాతీయ, రాష్ట్ర రహదారుల నిర్మాణం జరగాలని ముఖ్యమంత్రి చంద్రబాబు దిశానిర్దేశం చేశారు. జాతీయ రహదారులు రాష్ట్రంలోని పోర్టులతో పాటు దేశంలోని వివిధ ప్రాంతాలను కనెక్ట్ చేసేలా నిర్మాణం చేపట్టాలని సూచించారు. గోదావరి పుష్కరాల్లోపే రహదారుల నిర్మాణం, మరమ్మత్తులు పూర్తి కావాలని స్పష్టం చేశారు. అమరావతి సచివాలయంలో రహదారులు భవనాలు, రవాణా, జాతీయ రహదారి ప్రాజెక్టులపై ముఖ్యమంత్రి చంద్రబాబు సమీక్ష - మిగతా 2 లో

RNI TGTEL/25/A5065


# సంపాదకీయం

## 'తొలగింపుల' జాతర!




పశ్చిమ బెంగాల్‌లో ఈ నెల 23న జరగబోయే తొలి దశ పోలింగ్‌కు సంబంధించి తాజాగా 27 లక్షల 17 వేలమంది ఓటర్లు జాబితాల నుంచి కనుమరుగైనట్టు సోమవారం అర్ధరాత్రి దాటాక ఎన్నికల సంఘం (ఈసీ) విడుదల చేసిన తుది జాబితా వెల్లడిస్తోంది. దీంతో ఇప్పటివరకూ జాబితాల్లో పేర్లు లేనివారి సంఖ్య దాదాపు 91 లక్షలకు చేరింది. రెండో దశకు సంబంధించి తొలగింపులు కూడా కలుపుకొంటే ఇది కోటికన్నా ఎక్కువే ఉండొచ్చు. న్యాయ నిర్ణయ పరిధి (అజ్యుడికేషన్) ప్రక్రియ గత నెలలో మొదలయ్యాక ఈసీ విడుదల చేసిన అనుబంధ జాబితా ఇది. సహజంగానే ముస్లిం మెజారిటీ ఉన్న ముర్షీదాబాద్‌లో అత్యధికుల పేర్లు తొలగించారు. అక్కడ అజ్యుడికేషన్ పరిధిలోకెళ్లిన 11,01,145 మందిలో 4,55,137 మంది అనర్హులుగా తేలారు. 'స్వచ్ఛమైన' జాబితాతోనే ఎన్నికలు నిర్వహించాలన్న దృఢ నిశ్చయంతోనే స్పెషల్ ఇంటెన్సివ్ రివిజన్ (సర్)కు శ్రీకారం చుట్టామని బిహార్‌లో ఏరివేతలు మొదలెట్టినప్పుడే ఈసీ చెప్పింది. ఉద్దేశం మంచిదే కావొచ్చు. కానీ బిహార్ అనుభవం తర్వాతైనా ఆ ప్రక్రియకు పట్టే సమయంపై అంచనా ఉండాలి. అది లేకపోబట్టే లక్షలాదిమంది ఓటర్లు ఈసారి ఓటింగ్‌కు దూరం కాబోతున్నారు. వారి అప్పీళ్లపై ట్రిబ్యునళ్ల విచారణ జరుగు తోంది. వారిలో విశ్వసనీయమైన ఓటర్లుగా నిర్ధారణయ్యేవారు కూడా ఉండొచ్చు. కానీ 2031 అసెంబ్లీ ఎన్నికలకు తప్ప వారు ఓట్లేయటం సాధ్యపడదు. న్యాయ నిర్ణయ ప్రక్రియకు సమయం పడుతుంది గనుక అంతవరకూ ఓటర్ల జాబితాలను ఆపటం సాధ్యపడదని సోమవారం సుప్రీంకోర్టు చెప్పటంతో అలాంటి ఓటర్లకు ప్రస్తుతానికి తలుపులు మూసుకుపోయాయి. ఈ నెల 23న పోలింగ్ జరగబోయే 152 నియోజక వర్గాలకు సంబంధించిన ఓటర్ల తుది జాబితా సోమవారం విడుదలైంది. 29న రెండో దశలో 142 నియోజకవర్గాల్లో జరగబోయే పోలింగ్‌కు సంబంధించిన జాబితా బుధవారం అర్ధరాత్రి విడుదలవుతుంది. వ్యవధి తక్కువున్న తరుణంలో సుదీర్ఘ సమయం పట్టే ఇంత పెద్ద ప్రక్రియను ఒక అంచనా లేకుండా ఈసీ చేపట్టడాన్ని ధర్మాసనం తప్పుబట్టకపోవచ్చు గానీ, సాధారణ పౌరుల దృష్టిలో ఈసీది దోషమే అవుతుంది. ఎందుకంటే వారు బాధితులు. నిజానికి బిహార్ 'సర్' బెంగాల్‌తో పోలిస్తే ఎంతో మెరుగు. ఎన్నికల షెడ్యూల్‌కు ముందే తొలగింపులు పూర్తికావటం వల్ల ఫామ్6 ద్వారా తిరిగి జాబితాలోకెక్కడానికి చాలామందికి అవకాశం వచ్చింది. బెంగాల్‌లో ఆ అదృష్టం దక్కలేదు. తమ పేరుందనుకునే లోగానే ఎవరో ఫామ్7 కింద ఫిర్యాదు చేశారన్న కారణంతో ఓటర్లకు తాఖీదులు పోయాయి. పనులన్నీ మానుకుని కార్యాలయాల చుట్టూ తిరిగి అవసరమైన పత్రాలు తీసుకెళ్లినా సమస్య పరిష్కారం అనుమానమే. నిబంధనల ప్రకారం 2002 రికార్డులతో లింక్ లేని (అన్‌మ్యాప్డ్) సంగతి బయటపడినా, పేర్లలో అక్షర క్రమంలో స్వల్ప తేడాలొచ్చినా అనర్హులుగా జమవేయటం పెను సమస్యగా మారింది. తాజా జాబితాలో పేర్లు లేని వారిలో అనేకులు అడిగిన పత్రాలన్నీ ఇచ్చినా ఫలితం లేకపోయిందని బావురు మంటున్నారు. గుర్తు తెలియని వ్యక్తులు పెద్దయెత్తున అందజేసే ఫామ్7 పత్రాలను తీసుకుని, వాటి ఆధారంగా తొలగింపులు చేపడుతున్నారన్న ఆరోపణలు వాస్తవం అనటానికి ఒక బీజేపీ నాయకురాలి పేరిట దాఖలైన ఫిర్యాదులే తార్కాణం. ఆ సంగతే తనకు తెలియదని ఆమె చెప్పటం గమనించదగ్గ అంశం.ఓటర్ల జాబితాలో పేర్లు గల్లంతైనవారి సమస్య ఎన్నికల్లో ఓటేయలేకపోవటం మాత్రమే అయితే ఎవరూ పెద్దగా పట్టించుకునేవారు కాదు. రెండేళ్ల క్రితం ఆంధ్రప్రదేశ్‌లో జరిగిన దొంగ ఓటర్ల జాతర మాదిరి ఉదంతాల్లో తప్ప చాలా సందర్భాల్లో పోలింగ్ 65 శాతానికి మించదు. కానీ ఈ 'సర్' వల్ల గల్లంతైన వారికి భవిష్యత్తులో కష్టాలు చుట్టుముడతాయి. వారి పౌరసత్వమే సంశయాస్పదంగా మారి దేశం నుంచి గెంటేసే ప్రమాదం ఏర్పడుతుంది. బెంగాల్‌లో పార్టీల మధ్య ఉన్న కలహాలు సాధారణ ఓటర్ల భవితవ్యాన్ని అగమ్యగోచరం చేస్తున్నాయి. ఈసీ సక్రమంగా వ్యవహ రించివుంటే, ఎన్నికల షెడ్యూల్‌కు ముందే ఈ ప్రక్రియ పూర్తయ్యేలా ఏర్పాట్లు చేసుకుంటే సమస్యలు తలెత్తేవి కాదు. ఆ సంస్థ చేతగానితనం సామాన్యుల బతుకుల్ని అయోమయంలోకి నెట్టింది.

## ఇరాన్‌లో పాలన మారింది

**మొదటిపేజీ తరువాయి –** నుంచి అక్కడ ఏదీ మార్పు చెందలేదని పేర్కొన్నారు. తమ స్పేస్ ఫోర్స్ ఉపగ్రహాలు ఇరాన్ పై ఓ కన్నేసి ఉంచాయని వివరించారు. ఇరాన్‌తో టారిఫ్‌లు, ఆంక్షల ఉపశమనంపై తాము చర్చలు జరుపుతామని కూడా ట్రంప్ వెల్లడించారు. ఇరు దేశాల మధ్య ఉన్న 15 డిమాండ్లలో చాలా వాటికి ఇప్పటికే అంగీకారం కుదిరిందని ఆయన తన పోస్టులో వివరించారు.

## హైదరాబాద్‌లో యువకులను 100 మీటర్లు ఈడ్చుకెళ్లిన కారు

**మొదటిపేజీ తరువాయి –** హైదరాబాద్‌లోని సాగర్ రోడ్డు హస్తినాపురం వద్ద జరిగిన ఘోర రోడ్డు ప్రమాదంలో ముగ్గురు మృతి చెందారు. మద్యం మత్తులో హోండా కారును వేగంగా నడిపిన ఒక డ్రైవర్, రోడ్డు మీద నడిచి వెళుతున్న యువకుడిని, బైక్ మీద వెళుతున్న మరో ఇద్దరు యువకులను ఢీకొట్టి 100 మీటర్ల దూరం వరకు ఈడ్చుకుని వెళ్లాడు. ఆ తర్వాత కారు పల్టీ కొట్టింది.ఈ ఘటనలో ద్విచక్ర వాహనంపై వెళుతున్న మహావీర్ ఇంజినీరింగ్ కాలేజీ విద్యార్థులు శివ, సందీప్ మృతి చెందారు. రోడ్డుపై నడిచి వెళుతున్న యువకుడు కూడా ఈ ఘటనలో మృతి చెందాడు.కాలేజీ విద్యార్థులు కారు డ్రైవర్‌పై ఆగ్రహం వ్యక్తం చేస్తూ, ఆందోళనకు దిగారు. సంఘటన స్థలానికి చేరుకున్న పోలీసులు నిందితుడిని అదుపులోకి తీసుకున్నారు. డ్రైవర్‌ను తమకు అప్పగించాలని విద్యార్థులు డిమాండ్ చేశారు. పోలీసులు కేసు నమోదు చేసుకుని దర్యాప్తు చేస్తున్నారు.

## హరీశ్ రావు బహిరంగసభకు అనుమతుల రద్దు

**మొదటిపేజీ తరువాయి –** రైతులకు మద్దతుగా ఈ నెల 9న నిర్వహించాలనుకున్న హరీశ్‌రావు బహిరంగ సభకు ప్రభుత్వం అకస్మాత్తుగా అనుమతులు రద్దు చేయడం రాజకీయ దుమారానికి దారితీసింది.ప్రభుత్వం తొలుత అనుమతినిచ్చి, సభకు అన్ని ఏర్పాట్లు పూర్తయ్యాక వెనక్కి తగ్గడంపై మాజీ మంత్రి, బీఆర్ఎస్ నేత సింగిరెడ్డి నిరంజన్ రెడ్డి తీవ్ర ఆగ్రహం వ్యక్తం చేశారు. ప్రజాస్వామ్యంలో ప్రశ్నించే గొంతుకను నొక్కేయాలని చూడటం దుర్మార్గమని ఆయన మండిపడ్డారు. ప్రభుత్వం ఎన్ని ఆంక్షలు విధించినా, తాము వెనక్కి తగ్గేది లేదని, హైకోర్టును ఆశ్రయించి సభకు అనుమతులు తెచ్చుకుంటామని స్పష్టం చేశారు.బీఆర్ఎస్ పార్టీకి ఉద్యమాలు, కేసులు కొత్త కాదని... బెదిరింపులకు భయపడి ఉంటే తెలంగాణ వచ్చేదే కాదని నిరంజన్ రెడ్డి వ్యాఖ్యానించారు. రైతాంగ ప్రయోజనాల కోసం తమ పోరాటం కొనసాగుతుందని, ఈ నెల 9న హరీశ్‌రావు సభను జరిపి తీరుతామని ఆయన ధీమా వ్యక్తం చేశారు.

## మెట్రో రైల్లో ప్రయాణించిన మంత్రి జూపల్లి



**మొదటిపేజీ తరువాయి –** తెలంగాణ రాష్ట్ర మంత్రి జూపల్లి కృష్ణారావు ఎటువంటి హంగూ ఆర్భాటాలు లేకుండా, ఒక సామాన్య ప్రయాణికుడిలా మెట్రోలో ప్రయాణించి అందరినీ ఆశ్చర్యపరిచారు. నగరంలోని ఒక ప్రైవేట్ కార్యక్రమానికి వెళ్లాల్సి ఉండగా, ట్రాఫిక్ ఇబ్బందులను దాటుకుని త్వరగా చేరుకోవడానికి మంత్రి మెట్రోను ఎంచుకున్నారు. సెక్యూరిటీ హడావుడి లేకుండా ఎర్రమంజిల్ స్టేషన్‌లో స్వయంగా టికెట్ కొనుగోలు చేసి మియాపూర్ వరకు ప్రయాణించారు.రైలులో ప్రయాణికుల రద్దీ ఎక్కువగా ఉండటంతో, మంత్రి తన హోదాను పక్కన పెట్టి తోటి ప్రయాణికులతో కలిసి నిలబడే వెళ్లారు. ప్రయాణ సమయంలో తోటి ప్రయాణికులతో సరదాగా మాట్లాడారు. మెట్రో సౌకర్యాలపై వారి అభిప్రాయాలను అడిగి తెలుసుకున్నారు. మంత్రిని తమ మధ్య చూసిన ప్రయాణికులు ఆశ్చర్యానికి లోనయ్యారు. ఆయనతో సెల్ఫీలు దిగేందుకు ఆసక్తి చూపగా, జూపల్లి ఎంతో ఓపికగా అందరితో ఫొటోలు దిగారు.సమయాన్ని ఆదా చేస్తూ, ట్రాఫిక్ చిక్కులు లేకుండా గమ్యస్థానాలకు చేరడానికి మెట్రో ఎంతగానో ఉపయోగపడుతుందని ఈ సందర్భంగా ఆయన వ్యాఖ్యానించారు. గతంలోనూ ఆయన ఎల్బీ నగర్ నుంచి కేపీహెచ్‌బీ వరకు ఇలాగే ప్రయాణించి వార్తల్లో నిలిచారు.

## రోడ్ల నిర్మాణంతోనే జాతి నిర్మాణం, ఆర్థిక ప్రగతి

**మొదటిపేజీ తరువాయి –**

నిర్వహించారు. రాష్ట్రంలో రోడ్ల నిర్వహణ, పాత్ హోల్ ఫ్రీ రహదారులు, ఈవీ బస్సుల వినియోగం, వివిధ రాష్ట్రాలను అనుసంధానించేలా జాతీయ రహదారి ప్రాజెక్టుల నిర్మాణంపై చర్చించారు. రాష్ట్రంలో రహదారుల నిర్వహణ పటిష్టంగా ఉండాలని ఆదేశించారు. మొత్తంగా 45,433 కిలోమీటర్ల మేర రోడ్లు ఉంటే వాటిల్లో ఏటా 10,238 కిలోమీటర్ల మేర నిరంతర నిర్వహణ చేయాల్సి ఉందన్నారు. ప్రజలకు రోడ్ల వల్ల ఇబ్బంది లేకుండా చూడాలని స్పష్టం చేశారు.రోడ్ల నిర్వహణ అనేది నిరంతర ప్రక్రియగా చేపట్టాలని, ఎక్కడైనా రోడ్లకు గుంతలు పడితే వాటినే వెంటనే సరిదిద్దితే ఇక ఇబ్బందులు ఉండవని సీఎం చంద్రబాబు సూచించారు. రోడ్ల నిర్వహణలో జాతీయ, అంతర్జాతీయ స్థాయిలో ఎలాంటి పద్దతులను అవలంబిస్తున్నారనే అంశాన్ని అధ్యయనం చేయాలని దిశానిర్దేశం చేశారు. ఆర్ అండ్ బీ రహదారుల మెయింటెనెన్స్ కోసం నిధుల కొరత లేకుండా చూడాలని సూచించారు. వివిధ ప్రాంతాల్లో భౌగోళిక పరిస్థితులను అధ్యయనం చేసి దాని ఆధారంగా రహదారుల నిర్మాణం జరగాలన్నారు.

**రోడ్ల నిర్వహణలో చర్యలు :** రహదారి నిర్వహణకు ప్రామాణికతను నిర్దేశించాలని, స్థానికంగా భౌగోళిక పరిస్థితులు, వాతావరణం అంశాలను పరిగణనలోకి తీసుకుని రోడ్ల నిర్వహణలో చర్యలు చేపట్టాలని చంద్రబాబు చెప్పారు. ఉమ్మడి ఉభయ గోదావరి జిల్లాలు, బ్లాక్ కాటన్ సాయిల్ ఉన్న చోట హైబ్రీడ్ మోడల్ లో బీటీ లేదా వైట్ ట్యాప్ రోడ్ల నిర్మాణం చేపడితే బాగుంటుందని అభిప్రాయపడ్డారు. కాలువలు ఉన్న 570 కిలోమీటర్ల మేర రహదారులు పదే పదే ధ్వంసం అవుతున్నాయని, ఆయా ప్రాంతాల్లో ఏ మెటీరియల్‌తో రోడ్ల నిర్మాణం జరిగితే బాగుంటుందనే అంశంపై యూనివర్శిటీల్లో అధ్యయనం చేయిస్తే కొత్త ఆవిష్కరణలు వస్తాయన్నారు.గోదావరి పుష్కరాలను దృష్టిలో పెట్టుకుని గోదావరి, కృష్ణా, గుంటూరు జిల్లాల్లో రోడ్ల మరమ్మతులు చేపట్టాలని చంద్రబాబు ఆదేశించారు. గోదావరి జిల్లాలు, కృష్ణా, గుంటూరు జిల్లాల్లో మొత్తంగా 471 గ్రామాల్లో రోడ్లను మరమ్మత్తులు చేపట్టాలన్నారు. గ్రేటర్ రాజమహేంద్రవరం పరిధిలో చేపట్టే రోడ్ల అభివృద్ధి అనేది అన్ని ప్రాంతాలకు రోల్ మోడల్‌గా నిలిచేలా పనులు చేపట్టాలని దిశానిర్దేశం చేశారు. పుష్కరాలకు ఉమ్మడి తూర్పు, పశ్చిమ గోదావరి జిల్లాలో రూ.400 కోట్లతో 531 కిలోమీటర్ల పొడవైన రహదారులను అభివృద్ధి చేయాలని, దీని కోసం సాస్కీ నిధులను వినియోగించుకోవాలని సూచించారు. కుంభమేళా తరహాలో పుష్కరాలకు నిధులు ఇవ్వాలని కోరుతూ కేంద్రానికి లేఖ రాయాలని అధికారులకు చెప్పారు.

**ఆర్థిక లావాదేవీలకు కేంద్రంగా పోర్టులు :** రాష్ట్రంలోని పోర్టులను కనెక్ట్ చేసేలా జాతీయ రహదారుల నిర్మాణం చేపట్టాలని స్పష్టం సీఎం చంద్రబాబు చేశారు. ఆర్థిక లావాదేవీలకు కేంద్రంగా పోర్టులు ఉన్నాయని తూర్పు భారతంలో తీర ప్రాంతం, పోర్టుల విషయంలో ఏపీ కీలకంగా ఉందని చెప్పారు. ఈస్ట్-వెస్ట్ కారిడార్‌గా జాతీయ రహదారుల నిర్మాణం జరగాలన్నారు. ఈ రకమైన కనెక్టివిటీని పెంచడం ద్వారా లాజిస్టిక్స్ వ్యయం గణనీయంగా తగ్గించటమే లక్ష్యంగా ప్రణాళికలు రూపొందించాలని దిశానిర్దేశం చేశారు. లాజిస్టిక్స్ రంగాన్ని రాష్ట్రంలో అభివృద్ధి చేసేలా పూర్తి స్థాయిలో ఫోకస్ పెట్టాలని, దీని నిమిత్తం ఏపీ లింక్ ద్వారా ఆర్థిక వనరుల్ని సమకూరేలా ప్రణాళికలు సిద్ధం చేయాలని ఆదేశించారు.మౌలిక సదుపాయాల ద్వారా సామాన్యుడికి సౌకర్యాలు పెరగడం సహా ఆర్థిక లావాదేవీలు జరగాలని చెప్పారు. ప్రభుత్వం ప్రజాధనాన్ని అభివృద్ధి కోసం ఖర్చు చేస్తున్న ప్రతి పైసా సద్వినియోగం చేస్తూ అత్యుత్తమ ఫలితాలు రాబట్టాలన్నారు. ప్రస్తుతం 73 శాతం కార్గో రోడ్ రవాణ ద్వారానే వెళ్తోందని సీఎం వెల్లడించారు. రైల్వే ద్వారా వెళ్లే కార్గో వ్యయం తక్కువగా ఉన్నట్టే రహదారుల కార్గో వ్యయం కూడా తగ్గాల్సిన అవసరం ఉందని అభిప్రాయపడ్డారు. మూలపేట, విశాఖ, గంగవరం, కాకినాడ, మచిలీపట్నం, రామాయపట్నం, కృష్ణపట్నం పోర్టుల మధ్యనున్న ప్రాంతాలను అనుసంధానిస్తూ జాతీయ రహదారుల నిర్మాణం జరగాలని ఆయా పోర్టులను అనుసంధానం చేసే సమయంలో ఆయా పోర్టులకు సమీపంలోని పొరుగు రాష్ట్రాల సరిహద్దులను కలుపుకుని వెళ్లేలా ప్రధాన రహదారులు, ఇతర ప్రత్యామ్నాయ మార్గాలు ఉండాలని స్పష్టం చేశారు.

**ప్రధాన నగరాలను ఏపీని కనెక్టు చేసేలా :** జాతీయ రహదారులకు సమీపంలో ఉండే ప్రాంతాల అభివృద్ధి జరగాలని చంద్రబాబు చెప్పారు. జాతీయ రహదారులతో పాటు దేశ నిర్మాణం జరగాలన్నారు. ఏపీ పారిశ్రామిక, ఉద్యాన ఉత్పత్తుల కేంద్రంగా మారుతోందని, జాతీయ, అంతర్జాతీయ మార్కెట్లకు కనెక్టు చేసేలా రహదారులు రావాలని సూచించారు. వివిధ నగరాలకు రింగ్ రోడ్లు వస్తే ఆయా ప్రాంతాల్లో ఆర్థిక కార్యకలాపాలు విస్తృతం అవుతాయన్న సీఎం, పొరుగు రాష్ట్రాల్లోని అన్ని ప్రధాన నగరాలను ఏపీని కనెక్టు చేసేలా రహదారుల నిర్మాణం జరగాలన్నారు.ఖరగ్ పూర్-అమరావతి గ్రీన్ ఫీల్డ్ హైవే, హైదరాబాద్-శ్రీశైలం డోర్నాల హైవే, కల్వకుర్తి-నంద్యాల హైవే వంటి జాతీయ రహదారుల నిర్మాణం జరిగితే కనెక్టివిటీ మరింత పెరుగుతుందని చెప్పారు. వివిధ కారిడార్ల ద్వారా 1335 కిలోమీటర్ల జాతీయ రహదారుల రెండేళ్లలో అందుబాటులోకి వస్తాయని తెలిపారు. ఈ ఏడాదిలో 24,502 కోట్ల విలువైన ప్రాజెక్టులు పూర్తి కావాలని ఆదేశించారు. రాజమండ్రి, కాకినాడ, తిరుపతి, కర్నూలు, నెల్లూరు ప్రాంతాల్లో అవుటర్ కారిడార్ మోడల్స్‌ను అధ్యయనం చేయాలని నిర్దేశించారు.

## నేడే కేరళ, అసోం, పుదుచ్చేరిలో అసెంబ్లీ ఎన్నికలు

**మొదటిపేజీ తరువాయి -** దేశవ్యాప్తంగా రాజకీయ ఆసక్తిని రేకెత్తిస్తున్న అసెంబ్లీ ఎన్నికల పర్వంలో మరో కీలక ఘట్టానికి రంగం సిద్ధమైంది. రేపు (ఏప్రిల్ 9) గురువారం నాడు రెండు రాష్ట్రాలు, ఒక కేంద్రపాలిత ప్రాంతంలో ఒకే విడతలో పోలింగ్ జరగనుంది. అసోం, కేరళ రాష్ట్రాలతో పాటు పుదుచ్చేరి కేంద్రపాలిత ప్రాంత ప్రజలు తమ తీర్పును ఇవ్వనున్నారు. మూడు ప్రాంతాల్లో కలిపి 6.1 కోట్లకు పైగా ఓటర్లు తమ ఓటు హక్కును వినియోగించుకోనున్నారు. ఈ ఎన్నికలు ప్రాంతీయ, జాతీయ పార్టీలకు ఒక అగ్నిపరీక్షగా మారనున్నాయి. తమిళనాడు, పశ్చిమ బెంగాల్‌తో పాటు ఈ ఎన్నికల ఫలితాలను కూడా మే 4వ తేదీన ప్రకటించనున్నారు.

**అసోం**

అసోంలోని మొత్తం 126 అసెంబ్లీ స్థానాలకు పోలింగ్ జరగనుంది. ఇక్కడ ఎన్డీయే కూటమిలో భాగంగా బీజేపీ వరుసగా మూడోసారి ప్రభుత్వాన్ని ఏర్పాటు చేయాలని పట్టుదలగా ఉంది. ప్రస్తుత ముఖ్యమంత్రి హిమంత బిశ్వ శర్మ ఈ ఎన్నికల్లో పార్టీ ప్రచారానికి సారథ్యం వహిస్తున్నారు. 2016-2021 మధ్యకాలంలో శర్బానంద సోనోవాల్ ముఖ్యమంత్రిగా పనిచేశారు.మరోవైపు, కాంగ్రెస్ పార్టీ రాష్ట్ర అధ్యక్షుడు గౌరవ్ గొగోయ్ నేతృత్వంలో పునరుజ్జీవం కోసం ప్రయత్నిస్తోంది. ఆరు పార్టీలతో కూటమి ఏర్పాటు చేసి బరిలోకి దిగుతోంది. అఖిల్ గొగోయ్‌కు చెందిన రైజోర్ దళ్, లురిన్‌జ్యోతి గొగోయ్ నేతృత్వంలోని అసోం జాతీయ పరిషత్ ఈ కూటమిలో కీలక పార్టీలుగా ఉన్నాయి. రాష్ట్రంలో మొత్తం 2.5 కోట్ల మంది ఓటర్లు ఉండగా, వీరిలో దాదాపు సమానంగా 1.25 కోట్ల మంది పురుషులు, మహిళలు ఉన్నారు. అలాగే 318 మంది ట్రాన్స్‌జెండర్లు, 18-19 ఏళ్ల మధ్య వయసున్న 6.42 లక్షల మంది తొలిసారి ఓటు వేయనున్నారు.

**కేరళ**

దేశంలో కమ్యూనిస్టులకు చివరి కంచుకోటగా ఉన్న కేరళలో అధికారాన్ని నిలబెట్టుకునేందుకు సీపీఎం నేత, ముఖ్యమంత్రి పినరయి విజయన్ తీవ్రంగా శ్రమిస్తున్నారు. రాష్ట్రంలోని 140 అసెంబ్లీ స్థానాల్లో పోలింగ్ జరగనుంది. గత నాలుగు దశాబ్దాలుగా కేరళలో ఎల్‌డీఎఫ్, యూడీఎఫ్ కూటములు ప్రత్యామ్నా యంగా అధికారంలోకి వస్తున్నాయి. అయితే, 2021లో సీపీఎం నేతృత్వంలోని లెఫ్ట్ డెమోక్రటిక్ ఫ్రంట్ వరుసగా రెండోసారి గెలిచి ఈ సంప్రదాయానికి తెరదించింది. ఇంతకుముందు ఎల్‌డీఎఫ్ 1980, 1987, 1996, 2006, 2016లో అధికారంలోకి వచ్చింది. మరోవైపు, కాంగ్రెస్ నేతృత్వంలోని యునైటెడ్ డెమోక్రటిక్ ఫ్రంట్ (యూడీఎఫ్) ఈసారి ఎలాగైనా తిరిగి అధికార పగ్గాలు చేపట్టాలని భావిస్తోంది. ఈ కూటమి 1982, 1991, 2001, 2011లలో ప్రభుత్వాలను ఏర్పాటు చేసింది. కేరళలో మొత్తం 2.71 కోట్ల మంది ఓటర్లు ఉండగా, వీరిలో 1.39 కోట్ల మంది మహిళలు, 1.32 కోట్ల మంది పురుషులు, 273 మంది ట్రాన్స్‌జెండర్లు ఉన్నారు. 4.66 లక్షల మంది యువత తొలిసారి ఓటు హక్కు వినియోగిం చుకోబోతున్నారు.

**పుదుచ్చేరి**

కేంద్రపాలిత ప్రాంతమైన పుదుచ్చేరిలోని 30 అసెంబ్లీ స్థానాలకు పోలింగ్ జరగనుంది. ఇక్కడ ఎన్డీయే ప్రభుత్వం తిరిగి అధికారంలోకి వచ్చే అవకాశాలు కనిపిస్తున్నాయి. ఆల్ ఇండియా ఎన్.ఆర్. కాంగ్రెస్ (ఏఐఎన్‌ఆర్‌సీ) అధినేత, ముఖ్యమంత్రి ఎన్. రంగస్వామి ఐదోసారి ముఖ్యమంత్రి పీఠంపై కన్నేశారు. కాంగ్రెస్ పార్టీలో తన రాజకీయ ప్రస్థానాన్ని ప్రారంభించిన 76 ఏళ్ల రంగస్వామి, 1990లలో మంత్రిగా పనిచేశారు. 2001లో తొలిసారి, 2006లో రెండోసారి ముఖ్యమంత్రి అయ్యారు. కాంగ్రెస్‌తో విభేదాల కారణంగా 2008లో వైదొలిగి, సొంతంగా ఏఐఎన్‌ఆర్‌సీ పార్టీని స్థాపించారు. 2011లో మళ్లీ గెలిచి మూడోసారి సీఎంగా బాధ్యతలు చేపట్టారు. 2016-2021 మధ్య ప్రతిపక్ష నేతగా వ్యవహరించి, 2021లో ఎన్డీయే కూటమిలో భాగంగా నాలుగోసారి ముఖ్యమంత్రి అయ్యారు. ఇక్కడ మొత్తం 9.44 లక్షల మంది ఓటర్లు ఉండగా, వీరిలో 5 లక్షల మంది మహిళలు, 4.43 లక్షల మంది పురుషులు, 139 మంది థర్డ్ జెండర్ ఓటర్లు ఉన్నారు. 23,033 మంది యువత తొలిసారి ఓటు వేయనున్నారు.

## తమిళనాడులో ఈసీ కొరడా




**మొదటిపేజీ తరువాయి –** తమిళనాడు అసెంబ్లీ ఎన్నికల ముందు కేంద్ర ఎన్నికల సంఘం (ఈసీఐ) సంచలన నిర్ణయం తీసుకుంది. రాష్ట్ర ప్రభుత్వ ప్రధాన కార్యదర్శి (సీఎస్) ఎన్. మురుగానందంను తక్షణమే ఆ బాధ్యతల నుంచి తొలగిస్తూ బుధవారం నాడు ఉత్తర్వులు జారీ చేసింది. ఆయన స్థానంలో సీనియర్ ఐఏఎస్ అధికారి ఎం. సాయికుమార్‌ను కొత్త సీఎస్‌గా నియమించింది. ఈ మార్పులను వెంటనే అమలు చేసి, బుధవారం సాయంత్రం 6 గంటలలోపు నివేదిక సమర్పించాలని రాష్ట్ర ప్రభుత్వాన్ని ఆదేశించింది.ఎన్నికల ప్రక్రియలో నిష్పక్షపాత వైఖరి, పారదర్శకత కోసమే ఈ చర్యలు తీసుకున్నట్లు ఈసీ స్పష్టం చేసింది. ఈ మార్పులతో పాటు పరిపాలనలో మరో కీలక మార్పు కూడా చేసింది. డైరెక్టరేట్ ఆఫ్ విజిలెన్స్ అండ్ యాంటీ కరప్షన్ (డీవీఏసీ) చీఫ్‌గా ఉన్న డేవిడ్సన్ దేవశిర్వతంను బదిలీ చేసి, ఆయన స్థానంలో సీనియర్ ఐపీఎస్ అధికారి సందీప్ మిట్టల్‌ను నియమించింది. మిట్టల్, డీవీఏసీతో పాటు ఆర్మ్‌డ్ పోలీస్ విభాగం అధిపతిగా కూడా వ్యవహరిస్తారు.బదిలీ అయిన అధికారులకు ఎన్నికల ప్రక్రియ ముగిసే వరకు ఎలాంటి ఎన్నికల సంబంధిత విధులు కేటాయించవద్దని ఎన్నికల సంఘం తన ఆదేశాల్లో స్పష్టంగా పేర్కొంది. ఎన్నికల ప్రచారం చివరి దశకు చేరుకున్న తరుణంలో అధికార యంత్రాంగం దుర్వినియోగం కాకుండా, ప్రజలకు స్వేచ్ఛాయుత ఎన్నికలపై నమ్మకం కలిగించేందుకే ఈసీ ఇలాంటి కఠిన చర్యలు తీసుకుంటుందని విశ్లేషకులు భావిస్తున్నారు.

## పనితీరుతో హైడ్రాకు జాతీయ ఖ్యాతి





**మొదటిపేజీ తరువాయి –** విజయవంతంగా పూర్తి చేసింది. శేరిలింగంపల్లి మండలం ఖానామెట్‌లో రూ.1,200 కోట్ల విలువైన 8 ఎకరాల ప్రభుత్వ భూమిని మంగళవారం కబ్జాదారుల చెర నుంచి విడిపించింది. ప్రభుత్వ ఆస్తుల పరిరక్షణలో తన నిబద్ధతను మరోసారి చాటుకుంది.ఖానామెట్‌లోని సర్వే నంబర్ 55లో ఉన్న ఈ అత్యంత విలువైన భూమిని కొన్ని ప్రైవేటు నిర్మాణ సంస్థలు ఆక్రమించుకుని, తాత్కాలిక నిర్మాణాలు చేపట్టాయి. దీనిపై అందిన ఫిర్యాదుల మేరకు రంగంలోకి దిగిన హైడ్రా అధికారులు, రెవెన్యూ రికార్డులను పరిశీలించి అది ప్రభుత్వ భూమిగా నిర్ధారించుకున్నారు. వెంటనే అక్కడి తాత్కాలిక నిర్మాణాలను కూల్చివేసి, స్థలాన్ని తమ అధీనంలోకి తీసుకున్నారు. ఆ భూమి చుట్టూ కంచె వేసి, ప్రభుత్వ ఆస్తి అని సూచించే బోర్డులను ఏర్పాటు చేశారు.

**నాలాల పునరుద్ధరణపై ప్రత్యేక దృష్టి**

ఇటీవల చెన్నై నుంచి వచ్చిన సీఎండీఏ అధికారుల బృందం హైడ్రా పనితీరును క్షేత్రస్థాయిలో పరిశీలించినట్లు తెలిసింది. ముఖ్యంగా నాలాలు, చెరువుల పునరుద్ధరణలో హైడ్రా అనుసరిస్తున్న వ్యూహాలపై వారు ప్రత్యేక ఆసక్తి కనబరిచారు. ఈ సందర్భంగా హైడ్రా కమిషనర్ ఏవీ రంగనాథ్ వారికి అమీర్‌పేట, ప్యాట్నీ నాలాల విస్తరణ పనుల పురోగతిని, వాటి ద్వారా వరద ముప్పును తగ్గించే ప్రణాళికలను వివరించినట్లు సమాచారం. హైడ్రా పనితీరు అద్భుతంగా ఉందని, ఈ మోడల్‌ను చెన్నైలో అమలు చేసే అవకాశాలను పరిశీలిస్తామని సీఎండీఏ బృందం కొనియాడినట్లు తెలిసింది.2024లో తెలంగాణ ప్రభుత్వం ఏర్పాటు చేసిన హైడ్రా అనతికాలంలోనే తన పనితీరుతో ప్రత్యేక గుర్తింపు తెచ్చుకుంది. చెరువులు, పార్కులు, నాలాలతో పాటు విలువైన ప్రభుత్వ భూములను కబ్జాల నుంచి కాపాడటంలో కీలక పాత్ర పోషిస్తూ, ప్రభుత్వ ఆస్తుల పరిరక్షణకు కవచంలా నిలుస్తోంది.

## ఏపీలో ఈ-బస్సులు



**మొదటిపేజీ తరువాయి –** రాష్ట్రంలో రహదారులను గుంతలు లేకుండా పటిష్ఠంగా తీర్చిదిద్దాలని, ప్రజా రవాణాకు తక్కువ ఖర్చుతో ఎలక్ట్రిక్ బస్సులను అందుబాటులోకి తేవాలని ముఖ్యమంత్రి చంద్రబాబు అధికారులను ఆదేశించారు. అమరావతి సచివాలయంలో బుధవారం ఆయన రహదారులు, భవనాలు (ఆర్ అండ్ బీ), రవాణా శాఖల పనితీరుపై ఉన్నతస్థాయి సమీక్ష నిర్వహించారు.ఈ సందర్భంగా సీఎం మాట్లాడుతూ.. రాష్ట్రంలో ఉన్న 45 వేల కిలోమీటర్లకు పైగా రహదారుల నిర్వహణపై ప్రత్యేక దృష్టి సారించాలని స్పష్టం చేశారు. కేవలం మరమ్మతులు చేయడమే కాకుండా, ఆయా ప్రాంతాల్లోని భౌగోళిక పరిస్థితులను శాస్త్రీయంగా అధ్యయనం చేసి, వాటికి అనుగుణంగా నాణ్యమైన రోడ్లను నిర్మించాలని సూచించారు. మెరుగైన రహదారుల ద్వారానే ప్రజలకు మౌలిక సదుపాయాలు చేరువవుతాయని, తద్వారా రాష్ట్రాభివృద్ధి వేగవంతమవుతుందని ఆయన అభిప్రాయపడ్డారు.ప్రజా రవాణా వ్యవస్థపైనా సమీక్షలో చర్చించారు. సామాన్యులపై భారం తగ్గించేలా, అతి తక్కువ వ్యయానికే ప్రయాణం సాగించేందుకు వీలుగా ఎలక్ట్రిక్ బస్సులను ప్రవేశపెట్టాలని చంద్రబాబు ఆదేశించారు. ఈ సమావేశంలో మంత్రులు బీసీ జనార్ధన్ రెడ్డి, మండిపల్లి రాంప్రసాద్ రెడ్డి, రవాణా శాఖ ప్రత్యేక ప్రధాన కార్యదర్శి కృష్ణబాబు, ఆర్టీసీ ఎండీ బాలసుబ్రహ్మణ్యం సహా పలువురు ఉన్నతాధికారులు పాల్గొన్నారు.

## వచ్చే ఏడాది నా పాదయాత్ర



**మొదటిపేజీ తరువాయి –** కూటమి ప్రభుత్వం "దోచుకో.. పంచుకో.. తినుకో.." అనే సిద్ధాంతంతో పాలిస్తోందని వైసీపీ అధినేత జగన్ తీవ్ర విమర్శలు గుప్పించారు. తాడేపల్లిగూడెం నియోజకవర్గ పార్టీ శ్రేణులతో జరిగిన సమావేశంలో ఆయన చంద్రబాబు పాలనా తీరును ఎండగట్టారు.వచ్చే ఏడాది తాను పాదయాత్ర ప్రారంభిస్తానని, అప్పటి నుంచి చంద్రబాబుకు ప్రతిరోజూ సినిమా చూపిస్తామని జగన్ హెచ్చరించారు. గత ప్రభుత్వంలో తాము చేసిన అప్పుల్లో మెజారిటీ వాటా (రూ. 2.73 లక్షల కోట్లు) నేరుగా డీబీటీ ద్వారా ప్రజల ఖాతాల్లోకి చేరిందని తెలిపారు. చంద్రబాబు ఈ రెండేళ్లలోనే రూ. 3.52 లక్షల కోట్ల అప్పు చేశారని... ఈ నిధులన్నీ ఎవరి జేబుల్లోకి వెళుతున్నాయని ఆయన ప్రశ్నించారు.ఎన్నికల ముందు ప్రకటించిన సూపర్ సిక్స్, సూపర్ సెవెన్ హామీలు చెత్తబుట్టలోకి వెళ్లాయని, గ్రామీణ ఆర్థిక వ్యవస్థను ప్రభుత్వం నాశనం చేసిందని విమర్శించారు. గత ప్రభుత్వం అందించిన సంక్షేమ పథకాలను రద్దు చేస్తూ రాష్ట్ర ప్రగతిని తిరోగమనంలోకి నెట్టారని జగన్ ఆవేదన వ్యక్తం చేశారు. రాబోయే రోజుల్లో ప్రజల పక్షాన పోరాటాన్ని ఉద్ధృతం చేస్తామని కేడర్‌కు దిశా నిర్దేశం చేశారు.

# తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం ఆధ్వర్యంలో రవీంద్ర భారతి లో,డా " బాబు జగ్జీవన్ రామ్ 119వ జయంతి సందర్బంగా దళిత రత్నా అవార్డు ను కొంగర సైదులు కు ఇచ్చారు.



**హైదరాబాద్ సిటీ ప్రతినిధి (వార్త సంధ్య) ఏప్రిల్ 8 :** తెలంగాణ ఉద్యమ పాట కు డప్పు కు, ఉత్తమ కళాకారులుగా గుర్తించి డా " బాబు జగ్జీవన్ రామ్ జయంతి ఉత్సవ కమిటీ కో చైర్మన్ అల్లిబిల్లి మహేందర్ రాష్ట్ర నాయకులు దారమల్ల రమేష్ , రాష్ట్ర నాయకుల చేతుల మీదుగా లిదళిత రత్న అవార్డు ఇవ్వడం జరిగింది.

# ఇద్దరు వార్డెన్ల పై సస్పెన్షన్ వేటు..

## జిల్లా కలెక్టర్ అంకిత్ ఐఏఎస్



**భద్రాద్రి జిల్లా బ్యూరో, ఏప్రిల్ 08 (వార్త సంధ్య) :** ఇల్లందులో కలెక్టర్ అంకిత్ మంగళవారం రాత్రి ఆకస్మిక తనిఖీలు నిర్వహించారు. ముందుగా ప్రభుత్వ ఏరియా ఆసుపత్రిని సందర్శించిన ఆయన, అంబులెన్స్ సేవల్లో నిర్లక్ష్యం చోటుచేసుకున్నట్లు గుర్తించి వెంటనే విచారణకు ఆదేశాలు జారీ చేశారు. అనంతరం వసతి గృహాలను పరిశీలించిన కలెక్టర్, విద్యార్థులకు అందించాల్సిన మెనూ పాటించకపోవడం, విధులకు హాజరు కాకపోవడం వంటి తీవ్రమైన లోపాలను గుర్తించారు. ఈ వ్యవహారంపై తీవ్ర ఆగ్రహం వ్యక్తం చేసిన ఆయన, బాధ్యతారాహిత్యంగా వ్యవహరించిన ఇద్దరు వార్డెన్లను తక్షణమే సస్పెండ్ చేయాలని ఆదేశించారు. విద్యా, వైద్య రంగాల్లో ఎలాంటి నిర్లక్ష్యాన్ని సహించబోమని స్పష్టం చేసిన కలెక్టర్, విధుల్లో అలసత్వం ప్రదర్శించిన అధికారులపై కఠిన చర్యలు తీసుకుంటామని హెచ్చరించారు.

# ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి ని మర్యాదపూర్వకంగా కలిసిన రిపబ్లిక్ ఆఫ్ ఘనహైకమిషనర్ క్వాసి ఒబిరి-డాన్సో




**హైదరాబాద్ సిటీ ప్రతినిధి (వార్త సంధ్య) ఏప్రిల్ 8 :** హైకమిషనర్ గా బాధ్యతలు చేపట్టిన తరువాత తొలిసారిగా హైదరాబాద్ కు వచ్చిన క్వాసి ఒబిరి-డాన్ ఘన, తెలంగాణ మధ్య సంబంధాలు కొనసాగాలని ఆకాంక్షించిన హైకమిషనర్ విద్య, శాస్త్ర సాంకేతిక రంగాలు, ఆరోగ్య, వాణిజ్య రంగాల్లో పరస్పర సహకారం ఉండాలని కోరిన హైకమిషనర్. సానుకూలంగా స్పందించిన సీఎం.

# గురుకులాల్లో ఇంటర్ ప్రవేశాలు ....

**పాల్వంచ కార్పొరేషన్ ఏప్రిల్ 08 (వార్త సంధ్య) :** సాంఘిక సంక్షేమ గురుకుల (సీఓఈ) లో, జూనియర్ కళాశాలలో 2026-27 విద్యా సంవత్సరానికి ఇంటర్మీడియేట్ లో ప్రవేశానికి ఈనెల 25వ తేదీ వరకు ఆన్ లైన్ ద్వారా దరఖాస్తు లు చేసుకోవాలని సాంఘిక సంక్షేమ బాలుర సీఓఈ ప్రిన్సిపాల్ అన్వేష్ బుధవారం ఒక ప్రకటనలో తెలిపారు. వచ్చే నెల 13న ప్రవేశ పరీక్ష నిర్వహిస్తామని పేర్కొన్నారు.

# ప్రజా సమస్యల పరిష్కారమే సిపిఐ ధ్యేయం: జిల్లా కార్యదర్శి ఉమామహేశ్వర్




**వార్తా సంధ్య కూకట్‌పల్లి :** ఇంటింటికీ సిపిఐ' కార్యక్రమంలో భాగంగా నాలుగో రోజు జగద్గిరిగుట్ట డివిజన్‌లోని మైసమ్మ నగర్‌లో పార్టీ నాయకులు విస్తృతంగా పర్యటించారు. ఈ సందర్భంగా ఇంటింటికీ తిరుగుతూ సిపిఐ చేసిన పోరాటాలను వివరిస్తూ ప్రజలకు కరపత్రాలను పంపిణీ చేశారు.

**లినీటి కష్టాలు తీర్చిన ఘనత సిపిఐదే**

ఈ సందర్భంగా సిపిఐ జిల్లా కార్యదర్శి ఉమామహేశ్వర్ మాట్లాడుతూ.. మైసమ్మ నగర్, అంజయ్య నగర్ ప్రాంతాల్లో గతంలో నెలకొన్న తీవ్ర నీటి ఎద్దడిని దృష్టిలో ఉంచుకుని, సిపిఐ ఆధ్వర్యంలోనే బోర్ వేయించి నీటి సరఫరాను క్రమబద్ధీకరించామని గుర్తుచేశారు. నియోజకవర్గంలో రోడ్ల నిర్మాణం, వీధి దీపాల ఏర్పాటు వంటి మౌలిక సదుపాయాల కల్పనలో సిపిఐ ఎల్లప్పుడూ ముందుంటుందని పేర్కొన్నారు.

**లిప్రజల గుండెల్లో చెరగని ముద్ర**

స్థానిక ప్రజలు తమ అభిప్రాయాలను వ్యక్తం చేస్తూ.. తాము ప్రస్తుతం ఏ పార్టీలో ఉన్నప్పటికీ, తమకు నిలువ నీడ (గూడు) కల్పించిన చరిత్ర సిపిఐ పార్టీదేనని కొనియాడారు. ప్రజా సమస్యల కోసం నిరంతరం పోరాడే సిపిఐ వంటి పార్టీలు అధికారంలోకి రావాలని కోరుకుంటున్నట్లు ప్రజలు తెలపడం తమకు ఎంతో స్ఫూర్తినిస్తోందని నాయకులు ఆనందం వ్యక్తం చేశారు. ప్రజల నుంచి వచ్చిన వినతులను, సమస్యలను పరిష్కరించేందుకు కార్యకర్తలు నిరంతరం కృషి చేస్తారని వారు హామీ ఇచ్చారు. ఈ కార్యక్రమంలో సిపిఐ రాష్ట్ర సమితి సభ్యులు ఏసురత్నం, సహాయ కార్యదర్శి హరినాథ్, ప్రజానాట్యమండలి అధ్యక్షులు ప్రవీణ్, బాబు, నాయకులు నర్సింహారెడ్డి, మల్లేశ్వ, మహేందర్, వెంకటేష్, సహదేవ రెడ్డి, కీర్తి, కొండయ్య, నర్సయ్య, వీరాస్వామి, రాజు, శామ్యూల్, యాదగిరి, కృష్ణ తదితరులు పాల్గొన్నారు.

# స్టాపర్ బోర్డులను అందజేసిన వైష్ణవి హాస్పిటల్ డాక్టర్ భాను తేజ.




**తిరువూరు, ఏప్రిల్ 08(వార్త సంధ్య):- ఎన్టీఆర్ జిల్లా,తిరువూరు నియోజకవర్గం :** తిరువూరు పోలీస్ స్టేషన్ పరిధిలో జరుగుతున్న రోడ్డు ప్రమాదాలను నివారించేందుకు సామాజిక బాధ్యతగా ముందుకు వచ్చారు వైష్ణవి హాస్పిటల్ డాక్టర్ భాను తేజ ఈ సందర్భంగా తన వంతు సహకారంగా తిరువూరు పోలీస్ స్టేషన్‌కు 21 స్టాపర్ బోర్డులను అయన అందజేశారు.రోడ్డు ప్రమాదాల కారణంగా అమాయకులు ప్రాణాలు కోల్పోతున్న నేపథ్యంలో, ప్రమాదాల నివారణ మరియు వాహనదారుల్లో రోడ్డు భద్రతపై అవగాహన పెంచి ప్రమాదకర మలుపుల వద్ద వాహన వేగాలను నియంత్రించడానికి వీటిని ఏర్పాటు చెయ్యాలనే ఉద్దేశంతో ఈ స్టాపర్ బోర్డులను అయానా అందజేసారు.ఈ సందర్భంగా తిరువూరు సర్కిల్ ఇన్స్పెక్టర్ కె. గిరిబాబు మరియు సబ్ ఇన్స్పెక్టర్ వై.వి. శాతకర్ణి డాక్టర్ భాను తేజ సామాజిక సేవాభావాన్ని అభినందిస్తూ, ప్రజల భద్రత కోసం అందిస్తున్న సహకారం అభినందనీయమని తెలిపారు. ప్రజలందరూ వాహనాలు నడిపేటప్పుడు హెల్మెట్ / సీట్ బెల్ట్ తప్పకుండా ధరించాలని, పరిమిత వేగంతో వాహనాలు నడపాలని, ట్రాఫిక్ నిబంధనలు పాటిస్తూ, జాగ్రత్తగా వాహనాలు నడిపి రోడ్డు ప్రమాదాలను తగ్గించేందుకు సహకరించాలని పోలీస్ వారు విజ్ఞప్తి చేశారు.

# ఏప్రిల్ 9 నుంచి -- 21 వరకు క్యూర్ పరిధిలోని 2- బిహెచ్ కె కాలనీల్లో దుకాణాల విక్రయాలు

## అందుబాటులో 36 కాలనీల్లోని 1400 కు పైగా షాపులు

## వచ్చే ఆదాయం ఆయా కాలనీల అభివృద్ధికే వినియోగం

**హైదరాబాద్ సిటీ ప్రతినిధి ( వార్త సంధ్య)ఏప్రిల్ 8 :** హైదరాబాద్ పరిసరాల్లోని క్యూర్ పరిధిలోని డబుల్ బెడ్ రూం కాలనీల్లోని 1400 కు పైగా దుకాణాలను బహిరంగ వేల ద్వారా విక్రయించే ప్రక్రియ (ఏప్రిల్ 9 వ తేదీ)గురువారం నుంచి ప్రారంభం కానున్నది. హైదరాబాద్, రంగారెడ్డి, మేడ్చల్-మల్కాజిగిరి, సంగారెడ్డి జిల్లాల పరిధిలోని 36 కాలనీల్లో ఉన్న దుకాణాలను వేలం ద్వారా విక్రయించడానికి ఆయా జిల్లా కలెక్టర్లు నోటిఫికేషన్లు కూడా ఇచ్చారు. ఈ ప్రక్రియలో భాగంగా తొలుత రంగారెడ్డి జిల్లా పరిధిలోని 8 కాలనీల్లోని 273 షాపులకు ఈ నెల 9,10 తేదీల్లో వేలం ప్రక్రియను నిర్వహించనున్నారు. వందలాది కుటుంబాలు నివసించే కాలనీల్లో, స్థానికుల అవసరాలకు అనుగుణంగా వ్యాపారకార్యక్రమాలు నిర్వహించుకునేలా 60-400 చదరపు అడుగుల విస్తీర్ణంలో పలు దుకాణాలను నిర్మించారు. వీటిని ఉన్నవి ఉన్నట్లుగా అన్న ప్రాతిపదికన విక్రయిస్తున్నట్లు హౌసింగ్ కార్పొరేషన్ మేనేజింగ్ డైరక్టర్ శ్రీ వి.పి.గౌతం తెలిపారు. వీటికి కనీస ధరలను కూడా బహిరంగ మార్కెట్ కంటే తక్కువగా నామమాత్రంగానే నిర్ధారించారు. ఆసక్తి ఉన్న వారు ఆయా కాలనీలను సందర్శించి, తమకు నచ్చిన, అనువైన దుకాణాలను ఎంపిక చేసుకోవచ్చున్నారు. వేలం పాటలో పాల్గొనదలచిన వారు నిర్ణీత మొత్తం ధరావతు (ఇంఎండి) తో వేలం నిర్వహించే తేదీల్లో ఉదయం గం.11.00 లోగా సంబంధిత ఆర్డీవో కార్యాలయంలో రిజిస్టర్ చేసుకోవచ్చని ఆయన వివరించారు.







**ఈ నిధులను ఎందుకు వినియోగిస్తారంటే.....**

పేదల వర్గాల ప్రజల కోసం మంచి వసతులతో, ఆహ్లాదకరమైన పరిసరాలతో అన్ని సదుపాయాలను కల్పిస్తూ ప్రభుత్వం డబుల్ బెడ్ ఇండ్ల కాలనీలను నిర్మిస్తున్నది. ఈ కాలనీల నిర్వహణ నిమిత్తం, ఈ దుకాణాల వేలం ద్వారా వచ్చిన ఆదాయాన్ని వినియోగించనున్నారు. ఆయా కాలనీల్లోని షాపుల విక్రయాల ద్వారా వచ్చిన మొత్తాన్ని అదే కాలనీ కోసమే వాడుకునేలా ప్రభుత్వం చర్యలు చేపట్టింది. ఇందుకు సహకార సంఘాల చట్టం క్రింద కాలనీ నివాసితుల సంక్షేమ సంఘాలను( వేల్ఫేర్ అసోసియేషన్లను) ఏర్పాటు చేస్తారు.వాటి ఆధ్వర్యంలో ఈ కాలనీల నిర్వహణ- అభివృద్ధికి జాయింట్ అక్కౌంట్ ద్వారా ఈ నిధులను వినియోగించనున్నారు. ఇందుకోసం షాపుల ద్వారా వచ్చిన మొత్తాన్ని కార్పస్ ఫండ్ గా డిపాజిట్ చేస్తారు. దాని ద్వారా వచ్చే ఆదాయం తోపాటు, ఫ్లాట్ల లో నివసించే వారి నుంచి మెయిన్ టెయిన్స్ రూపేణా ప్రతి నెలా వసూలు చేసే మొత్తంతో ఆయా కాలనీల నిర్వహణను చేపడతారు. ప్రధానంగా కామన్ ఏరియాల్లోని లైట్లు, లిఫ్టులు, బోరింగ్ మొదలైన వాటి నిర్వహణ ఖర్చులతో పాటు, అత్యవసరంగా అవసరమైన చిన్నచిన్న మరమ్మత్తులు మొదలైన వాటి కోసం ప్రభుత్వంపై ఆధారపడకుండా, ఈ నిధులను వినియోగించుకునేలా ఏర్పాటు చేశారు. అంతే కాకుండా కాలనీల్లోని దుకాణాల ద్వారా పలువురికి ఉపాధి లభించడంతోపాటు స్థానికులకు అవసరమైన నిత్యావసర వస్తువులు అందుబాటులోకి వస్తాయన్నది ప్రభుత్వ ఉద్దేశ్యం.


**వేలం నిర్వహించే తేదీలు**

ఏప్రిల్ 9,10 తేదీల్లో రంగారెడ్డి జిల్లాలోని 8 కాలనీల్లో 273 దుకాణాల వేలం ప్రక్రియ అనంతరం 15, 16 తేదీల్లో హైదరాబాద్ జిల్లా పరిధిలోని 10 కాలనీల్లోని 77 దుకాణాలకు, ఏప్రిల్ 15 మరియు 17తేదీల్లో మేడ్చల్- మల్కాజిగిరి జిల్లాలోని 12 కాలనీల్లోని 892 షాపులకు , సంగారెడ్డి జిల్లా పరిధిలోని 6 కాలనీల్లోని 372 షాపులకు 15 నుంచి 18 వ తేదీ వరకు, మరియు 21 వ తేదీన బహిరంగ వేలం నిర్వహించనున్నారు. ఈ దుకాణాల విక్రయాలకు సంబంధించిన అదనపు సమాచారం కోసం ఆయా జిల్లాల హౌసింగ్ ప్రాజెక్టు డైరక్టర్ లను సంప్రదించవచ్చుని ఎండి విపి గౌతం వివరించారు.

# బీసీలకు నామినేటెడ్ పదవుల్లో 50 శాతం అవకాశం కల్పించాలి

## గాంధీభవన్ లో టీపీసీసీ అధ్యక్షులు మహేష్ కుమార్ గౌడ్ ని కలిసి విజ్ఞప్తి చేసిన బీసీ జేఏసీ రాష్ట్ర కన్వీనర్ జాజుల లింగంగౌడ్

## సానుకూలంగా స్పందించిన టిపిసిసి అధ్యక్షులు మహేష్ కుమార్ గౌడ్



**హైదరాబాద్ సిటీ ప్రతినిధి ( వార్త సంధ్య) ఏప్రిల్ 8 :** జనాభాలో సగానికి పైగా ఉన్న బీసీలకు త్వరలో భర్తీ చేసే నామినేటెడ్ పదవుల్లో 50 శాతం అవకాశం కల్పించాలని ఈరోజు గాంధీభవన్ లో టీపీసీసీ అధ్యక్షులు మహేష్ కుమార్ గౌడ్ ని కలిసి విజ్ఞప్తి చేసినట్లు బీసీ జేఏసీ రాష్ట్ర కన్వీనర్ జాజుల లింగం గౌడ్ పేర్కొన్నారు ఈ సందర్భంగా లింగం గౌడ్ మాట్లాడుతూ గత ఎమ్మెల్యే ఎంపీ ఎన్నికల సందర్భంగా బీసీలకు ఎమ్మెల్యే ఎంపీ టికెట్లు అడిగితే గెలుపు గుర్రాలకి టికెట్లు ఇస్తామని చెప్పి బీసీలకు ఎక్కువ టికెట్లు ఇవ్వలేదని అధికారంలోకి వచ్చిన తర్వాత నామినేటెడ్ పదవుల్లో బీసీలకు అధిక ప్రాధాన్యత ఇస్తామని చెప్పి ఇప్పుడు అది కూడా చేయడం లేదని ఏదో తూ తూ మంత్రంగా ప్రాధాన్యత లేని పదవులను బీసీలకు కట్టబెడుతూ కేవలం ఒకే ఒక కులానికి అన్ని పదవులు కట్టబెడుతున్నారని ఆగ్రహం వ్యక్తం చేశారు. పార్టీకి సంబంధం లేని అగ్రకులాల వ్యక్తులకు కార్పొరేషన్ పదవులు కట్టబెడుతూ పార్టీ అధికారంలో ఉన్నా లేకున్నా పార్టీని నమ్ముకున్న బీసీలకు మాత్రం మొండి చేయి చూపిస్తున్నారని అన్నారు.టిపిసిసి అధ్యక్షులు మహేష్ కుమార్ గౌడ్ సానుకూలంగా స్పందిస్తూ మొన్న జరిగిన మున్సిపల్ ఎన్నికల్లో 50 శాతం పైగా మున్సిపల్ కౌన్సిలర్లను చైర్మన్ లను చేసిన ఘనత కాంగ్రెస్ పార్టీ దేనని తెలిపారు. త్వరలో భర్తీ చేసే నామినేటెడ్ పదవుల్లో కూడా బీసీలకు అధిక ప్రాధాన్యతను ఇస్తానని పేర్కొన్నారు. ఈ కార్యక్రమంలో బీసీ విద్యార్థి జేఏసీ చైర్మన్ బొల్లేపల్లి స్వామి గౌడ్,ఏకుల లక్ష్మి అమృతం,కుర్మటి రాకేష్ కిన్నెర ప్రభు,నక్క శ్రీశైలం యాదవ్, సురేశ్ తదితరులు పాల్గొన్నారు.

# గోదావరి పుష్కరాల నాటికి తొలి దశ ఆలయ అభివృద్ధి పనులు పూర్తి చేయాలి

## ప్రిన్సిపల్ సెక్రటరీ శైలజా రామయ్యర్

**భద్రాద్రి జిల్లా బ్యూరో, ఏప్రిల్ 08 (వార్త సంధ్య) :** భద్రాచలం శ్రీ సీతారామ చంద్రస్వామి దేవస్థానం ఆలయ అభివృద్ధి పనుల పురోగతిపై దేవాదాయ శాఖ ప్రిన్సిపల్ సెక్రటరీ శైలజా రామయ్యర్, దేవాదాయ శాఖ కమిషనర్ హనుమంతరావు, ఆర్కిటెక్ట్ కృష్ణమూర్తి కలిసి బుధవారం హైదరాబాద్ నుండి వీడియో కాన్ఫరెన్స్ ద్వారా సమీక్ష సమావేశం నిర్వహించారు. ఈ వీడియో కాన్ఫరెన్స్‌లో ఐడీఓసీ కార్యాలయం వీడియో కాన్ఫరెన్స్ హాల్ నుండి జిల్లా కలెక్టర్ అంకిత్, దేవస్థానం ఈవో దామోదర్ రావు పాల్గొన్నారు. ఈ సందర్భంగా ప్రిన్సిపల్ సెక్రటరీ మాట్లాడుతూ రాష్ట్ర ప్రభుత్వం అత్యంత ప్రతిష్టాత్మకంగా భద్రాచలం శ్రీ సీతారామచంద్రస్వామి దేవస్థానం అభివృద్ధి పనులను చేపడుతోందని తెలిపారు. శ్రీరామ నవమి పర్వదినాన్ని పురస్కరించుకుని ముఖ్యమంత్రి చేతుల మీదుగా అభివృద్ధి పనులకు భూమి పూజ కార్యక్రమం నిర్వహించిన విషయాన్ని గుర్తుచేశారు. మూడు దశలలో చేపట్టనున్న ఈ ఆలయ అభివృద్ధి పనుల్లో భాగంగా మొదటి దశ పనులను గోదావరి పుష్కరాల నాటికి పూర్తి చేసే విధంగా ప్రణాళికాబద్ధంగా చర్యలు చేపట్టాలని ఆమె ఆదేశించారు. ఇందుకోసం అవసరమైన అన్ని ఏర్పాట్లు తక్షణమే పూర్తి చేసి, వచ్చే వారంలోనే నిర్మాణ పనులను ప్రారంభించేలా చర్యలు తీసుకోవాలని సూచించారు. అభివృద్ధి పనుల ప్రారంభానికి ముందు నిత్యకళ్యాణ మండపం, దాసాంజనేయస్వామి మండపం, చిత్రకూట మండపం, దేవస్థానం కార్యాలయం, తూర్పు






ప్రసాద కౌంటర్లు, మ్యూజియం, అద్దాల మండపం వంటి నిర్మాణాలను తొలగించాల్సి ఉండటంతో పాటు, ఆలయ నిత్య కార్యక్రమాలకు ఎటువంటి అంతరాయం కలగకుండా ప్రత్యామ్నాయ భవనాల ఏర్పాటును వేగవంతం చేయాలని స్పష్టం చేశారు. పనులకు అవసరమైన టెండర్ ప్రక్రియను త్వరితగతిన పూర్తి చేసి, నిర్దేశిత కాలవ్యవధిలో పనులు ప్రారంభమయ్యేలా చర్యలు తీసుకోవాలని సంబంధిత అధికారులను ఆదేశించారు. ఆలయ అభివృద్ధి పనులతో పాటు గోదావరి పుష్కరాల నిర్వహణకు అవసరమైన అన్ని సదుపాయాలను సమకూర్చుతూ, పుష్కర ఘాట్ల నిర్మాణం వంటి పనులను వేగవంతంగా పూర్తి చేయాలని సూచించారు. ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ అంకిత్ మాట్లాడుతూ దేవస్థానం ఆలయ అభివృద్ధి పనులకు ఎటువంటి ఆటంకం కలగకుండా అన్ని చర్యలు చేపడుతున్నామని తెలిపారు. పనుల పురోగతిపై నిరంతర పర్యవేక్షణ నిర్వహిస్తామని, ఇందుకోసం ప్రత్యేకంగా నోడల్ అధికారిని నియమిస్తామని కలెక్టర్ వెల్లడించారు. అనంతరం సంబంధిత అధికారులతో మాట్లాడుతూ పనుల అమలులో ఎటువంటి ఆలస్యానికి తావు లేకుండా వేగవంతంగా చర్యలు చేపట్టాలని ఆదేశించారు. పనుల పురోగతిలో ఎక్కడైనా ఆలస్యం తలెత్తిన వెంటనే తమ దృష్టికి తీసుకురావాలని స్పష్టం చేశారు. అదేవిధంగా భక్తులకు ఎటువంటి అసౌకర్యం కలగకుండా ముందస్తు చర్యలు తీసుకొని, పనులను సమర్థవంతంగా అమలు చేయాలని అధికారులను ఆదేశించారు. ఈ సమావేశం లో ఆర్ అండ్ బి ఈ.ఈ నాగేశ్వరావు, దేవస్థానం డి.ఈ రవీంద్రనాథ్ సంబంధిత శాఖల అధికారులు తదితరులు పాల్గొన్నారు.

# కేసీఆర్, కేటీఆర్, హరీష్ అసత్యాలు ఆపకుంటే ఖబడ్దార్




నా తప్పులను నిరూపిస్తే ముక్కు నేలకు రాస్తా

బిఆర్ఎస్ నేతల అవినీతి బురదను మాకు అంటించాలని చూస్తున్నారా?

నాదర్ గుల్ భూములపై కర్త కర్మ క్రియ బిఆర్ఎస్ ప్రభుత్వమే

2014లో ప్రారంభమైన వారి దోపిడీ 2023 వరకూ సాగింది

ఆ భూమిపై మేమే కోర్టుకు వెళ్లి కొట్లాడుతున్నాం

హరీష్‌రావు ( అబద్దాల రావు) కేటీఆర్ ( డ్రామారావు), కేసీఆర్ ( శకుని మామ) పూర్తి అవినీతిపరులు

అధికారంలోకి రాకముందు వారి ఆస్తులు ఎంత? ఇప్పుడు వారి ఆస్తులు ఎంత?

అది గుమస్తా తెలంగాణ పేపర్, దాని ఆత్మ శకుని మామ

కల్వకుంట్ల కుటుంబ అవినీతికి ఆహోమ్- ఈహోమ్ అనే మైహోమ్ అండగా ఉంది

బురదపూసుకున్న అడవిపంది సింహానికి బురద అంటించే ప్రయత్నం

గజ్జికుక్కల్లాగే బిఆర్ఎస్ వ్యవహారం ఉంది.

రాఘవ కనస్ట్రక్షన్ మోచేతి నీరు తాగిన కేసీర్ కేటీఆర్ హరీష్‌రావులు గతం మరచిపోవద్దు

అబద్దాల హరీష్ రావు ఆరోపణలపై 'సింహం'లా విరుచుకుపడ్డ మంత్రి పొంగులేటి శ్రీనివాసరెడ్డి

వట్టినాగులపల్లి వివాదం మీ 'కుటుంబ పంచాయితీ'.. ప్రభుత్వానికి ఏం సంబంధం?

కొత్వాల్‌గూడ క్రషర్‌పై అసెంబ్లీ సాక్షిగా పచ్చి అబద్ధాలు

**హైదరాబాద్ సిటీ ప్రతినిధి (వార్త సంధ్య) ఏప్రిల్ 8:-** ఇటీవలి కాలంలో కాంగ్రెస్ ప్రభుత్వంపైనా, పలువురు మంత్రులపైనా బిఆర్ఎస్ అధినేత కేసీఆర్ డైరెక్షన్‌లో హరీష్‌రావు, కేటీఆర్‌లు చేస్తున్న పలు ఆరోపణలపై రాష్ట్ర రెవెన్యూ, హౌసింగ్, సమాచార పౌర సంబంధాల శాఖ మంత్రి పొంగులేటి శ్రీనివాసరెడ్డి తీవ్రంగా స్పందించారు. బుధవారం నాడు సచివాలయంలో ఏర్పాటు చేసిన మీడియా సమావేశంలో మంత్రులు శ్రీమతి సీతక్క, పొన్నంప్రభాకర్ , ఎంపీలు అనిల్ కుమార్ యాదవ్, చామల కిరణ్‌కుమార్ రెడ్డి, ఎమ్మెల్యేలు నవీన్ యాదవ్, సామెల్ , బి.లక్ష్మారెడ్డి, శ్రీ గణేష్, రాంమోహన్ రెడ్డి తదితరులతో కలిసి తనదైన శైలిలో బిఆర్ఎస్ పై విరుచుకుపడ్డారు. శకుని మామ కేసీర్ డైరెక్షన్‌లో అబద్దాల హరీష్‌రావు, డ్రామారావు కేటీఆర్ లు మా ప్రభుత్వం, మా మంత్రులపై సత్యదూరమైన ఆరోపణలు చేస్తున్నారని దుయ్యబట్టారు. గత పదేళ్ల పాలనలో రాష్ట్రాన్ని కొల్లగొట్టి, ఒంటి నిండా అవినీతి బురద పూసుకున్న అబద్ధాల రావు, డ్రామా రావు, శకుని మామలు.. ఇప్పుడు ఆ బురదను ప్రజా ప్రభుత్వానికి అంటించాలని చూస్తున్నారని రె మంత్రి ధ్వజమెత్తారు. నాదర్గుల్, వట్టినాగులపల్లి మరియు కొత్వాల్‌గూడ అంశాలపై మంత్రి ఆధారాలతో సహా ప్రతిపక్షాల ఆరోపణలను తిప్పికొట్టారు మంత్రి పొంగులేటి మాటల్లో... "నాదురుగుల్ లో సర్వే నెంబర్ 613 నాదురుగుల్ గ్రామంలో, బాలాపూర్ మండలం, రంగారెడ్డి జిల్లా. ఇందులో ఉన్న 373 ఎకరాల 13 గుంటలు. ఇది ప్రైవేటు భూమిగా, కొన్ని సందర్భాల్లో 2004 నుంచి గవర్నమెంట్ భూమిగా, రకరకాలుగా అనేక కోర్టుల్లో దీన్ని కొట్లాడటం జరిగింది. ఒకసారి ప్రైవేటు పార్టీ గెలవడం, ఒకసారి ప్రభుత్వం గెలవడం, పైకోర్టులకు పోవడం, పోలీసు సపోర్ట్ కోర్ట్ డైరెక్షన్ తెచ్చుకోవడం ఆ నాటి ప్రభుత్వంలో కొన్నిజరిగాయి. దీంట్లో గమనించాల్సిన విషయం ఉంది. 2014లో బీఆర్ఎస్ ప్రభుత్వం యునైటెడ్ ల్యాండ్ మార్క్స్ ప్రైవేట్ లిమిటెడ్, అల్ఫా ఎస్టేట్స్ ప్రైవేట్ లిమిటెడ్, ఒమెగా డెవలప్మెంట్స్ వెంచర్ ప్రైవేట్ లిమిటెడ్ అనే మూడు సంస్థలకు 1-9-2014 నాడు మీ ప్రభుత్వంలోనే నాదురుగుల్ గ్రామాన్ని613 సర్వే నెంబరులో రిజిస్ట్రేషన్ చేసింది మీరు కాదా? ఈ భూమిని రిజిస్ట్రేషన్ చేసింది మీరు కాదా? ఈ రిజిస్ట్రేషన్ చేసిన డాక్యుమెంట్లను 2016 సెప్టెంబర్ 24 మ్యుటేషన్ చేసింది మీ ప్రభుత్వంలో కాదా? 2014లో కానీ, 2016లో కానీ ప్రభుత్వం ఎవరున్నారు? అధికారంలో ఎవరున్నారండి అబద్ధాల రావు గారు? ఇందాక చెప్పిన మూడు కంపెనీలకు ఫైల్ నెంబర్ బి/1351/2/2021-1-1, 2021-2, 2021-3, 2011-3 వీళ్లకు మ్యుటేషన్ చేసింది మీ ప్రభుత్వంలో అవునా కాదా? ప్రతిదీ వివరాలతో కూడిన డాక్యుమెంట్ ఇస్తాను. ఇది మీ ప్రభుత్వంలో మ్యుటేషన్, రిజిస్ట్రేషన్ జరిగితే ప్రస్తుత ప్రభుత్వానికి ఏమిటి సంబంధం? అంతేకాదు ఈ డ్రామాలరావు , ఈ అబద్ధాల రావు ఎంత పచ్చి అబద్ధాలు ఆడుతున్నారో చెబుతా. 10-02-2021 గూగుల్ మ్యాప్.. చూడండి. ఇక్కడ అప్పటికీ ఏమి ఏర్పాటు చేయలేదు. ఏ రేకులు పెట్టలేదు. ఏ రోజు వేయలేదు. అదే విధంగా 05-12-2021 ఈ గూగుల్ మ్యాప్ లో కలర్ తో కొన్ని ప్రాంతాల్లో మొదలుపెట్టాడు. రేకులు కట్టడం, రోడ్లు వేయడం మొదలుపెట్టాడు. 5-12-2021 నేను చూపించే ప్రతిదీ మీకు గూగుల్ లో కనిపిస్తుంది. నేనేమి మానిప్యులేట్ చేసేది కాదు. నా ప్రభుత్వం, నా అధికారులు తయారు చేసిచ్చింది కాదు. అదే విధంగా 5-1-2022 రేకులు, రోడ్లు వేసింది గూగుల్ పిక్చర్ లో కనిపిస్తుంది. 17-11-2022లో పూర్తిగా కలర్ తో మీకు స్పష్టంగా కనిపిస్తుంది. దీన్ని 2022-11 నెలలో పూర్తిగా మీ టైంలో షీట్లు పెట్టి దానికి పూర్తిగా రోడ్లు వేసింది మీ ప్రభుత్వంలో కాదా? ఎవరున్నారండి అధికారంలో ఆ నాడు అబద్ధాలు రావు గారు, డ్రామా రావు గారు. 2022 నవంబరులో మీ దొర పాలనే ఉంది కదా? ఇది నేను తయారు చేసింది కాదు కదా? ఇలా ప్రతి మ్యాపులో ప్రజాప్రభుత్వం వచ్చే వరకు ఐదు మ్యాపులు తెప్పించాను. ప్రతి మ్యాపులో 373 ఎకరాల 22 గుంటలకు నీ దొరల పాలనలోనే పూర్తిగా రేకులు పెట్టించింది మీరు. దాన్ని ఈ ప్రభుత్వం మీద ఈ మంత్రి మీద నిందలు మోపుతావా? ఎవరేశారు రేకులు? రిజిస్ట్రేషన్ ఎవరి టైంలో జరిగింది? మ?యుటేషన్ ఎవరి టైంలో జరిగింది? ఇంకో విచిత్రం ఏమిటంటే.. వాళు ్ల నాలా చేయమంటే మేము చేయమన్నాం, నాలా చేయం అన్నందుకు కోర్టుకు పోయారు. కోర్టుకు పోయి కొట్లాడినం అంటున్నారు. కోర్టుకు 2022లో ఎస్ఎల్పీ నెంబర్ 15415-2022లో వారు సుప్రీంకోర్టుకు పోతే ఆ ఎస్ఎల్పీకి 2022లో పోతే మీ ప్రభుత్వం ఉన్నంత వరకు కౌంటర్ వేయలేదు. అంటే ఈ ప్రభుత్వం వచ్చిన తరువాత 17-03-2025 ముఖ్యమంత్రి గారి నాయకత్వంలోని ఈ ప్రభుత్వం వచ్చిన తరువాత రెవెన్యూ కేసులు ఏ కోర్టులో పెండింగ్ ఉంటున్నాయని పరిశీలించిన తరువాత, దీని మీద ప్రభుత్వ పక్షాన పూర్తిగా కౌంటర్ మా ప్రభుత్వం తరువాత వేసింది. మా ప్రభుత్వం వచ్చిన ఇది ప్రభుత్వ స్థలము, దీన్ని నాలా చేయలేము అని ఈ ప్రభుత్వం వచ్చిన తరువాత మేమేశాం. మీరు వేయలేదే? కౌంటర్ వేసింది మేము. దీనిపై కొట్లాడుతుంది మేము. మరొక విచిత్రం ఇది గుమస్తా తెలంగాణ పేపర్. ఈ గుమస్తా తెలంగాణ శకుని మామ ఆత్మది. శకుని మామ ఆత్మ గుమస్తా తెలంగాణలో కొట్లాడుతుంటది. ఈ గుమస్తా తెలంగాణలో హెడ్ లైన్ చూశారు. ఈ జాగీర్ లోకి మెగా ఎంట్రీ. ఈ జాగీర్ లోకి మెగా ఎంట్రీ అని గుమస్తా తెలంగాణలో బ్యానర్ ఐటం రాస్తారు. రాసి మూడో రోజు ఈ ఐటం రాసిన మూడో రోజే మళ్లీ బ్యానర్ ఐటం. పొంగులేటి ఈ స్థలం కబ్జా. మొదటి రోజు మెగా కబ్జా అని రాస్తావ్, మూడో రోజు పొంగులేటి కబ్జా అని రాస్తావ్. దీంట్లో ఆంతర్యం ఏమిటి? నాకు తెలిసి ఈ మెగా ఆత్మ, ఈ శకుని ఆత్మ, ఈ శకుని పార్టీకి ఈ మెగా ఏం చేసిందో మీకు తెలియంది కాదు. ఐతే ప్రభుత్వం మారిన తరువాత ఆ ప్రభుత్వం దిగిపోయి ప్రజాప్రభుత్వం వచ్చిన తరువాత ఈ మెగా ఈ ల్యాండ్ ను చేసుకుంటే వారికున్న డీల్స్ ఎవైతే ఇవ్వము అని బ్యానర్ వేసి రెండో రోజు.. ఈ గుమస్తా పేపర్ శకుని కొడుకు, అబద్ధాల రావు ఈ మెగా అధినేత రహస్యంగా కలుసుకున్నారు. మీ వాటా మీకొస్తది.మీకిచ్చేది మీకిస్తామని సెటిల్ అయిన తరువాత, దాన్ని తిప్పి ఈ ప్రభుత్వం మీద, ఈ మంత్రి మీద నింద మోపుతారు. మరి అబద్ధాల రావు రోల్ ఏంటంటే.. శకుని మామ, వారి కుటుంబమే షేర్ చేసుకుంటే నా పరిస్థితి ఏమిటని ఈ అబద్ధాల రావు రంగంలోకి వచ్చి దీనిపై వానర సైన్యాన్ని వేసుకొని, ఈ ల్యాండ్ 373 ఎకరాలు ఈ ప్రభుత్వం 7వేల కోట్లు మింగింది అంటడు. అసలు నాదర్గుల్ ల్యాండ్ కి ఈ ప్రభుత్వం వచ్చిన తరువాత నిషేధిత జాబితాలో 22ఏలో ఉన్నదా అంటే..




యాజిటీజ్ గా ఉంది. ప్రభుత్వం ఎక్కడా మార్చలేదు. ఫుల్‌స్టాప్, కామా పెట్టలేదు. మేమేమి క్లియర్ చేశామా అంటే చేయలేదు. మరి ఎట్ల ఊహించి ఇదంతా చేస్తున్నావు. నీ బాగోతం ఎక్కడ బయటపడుతుందోనని, పదేండ్లలో చేసిన బాగోతం ఎక్కడ బయటకొస్తుంది. రోజుకొ అబద్ధం కల్పించుకొని ప్రజల మధ్య తిరగడం తప్ప.. ఇందులో అసత్యం, సత్యం ఎంత ఉందో.. నేను చూపించిన ఆధారాల ప్రకారం, అబద్ధాల రావు, డ్రామారావు, వారి అధిపతి శకుని మామ రాష్ట్ర ప్రజలకు సమాధానం చెప్పాల్సిన అవసరం ఉంది. అంటే నీకు కమిషన్ వచ్చినంత వరకు నీ ప్రభుత్వంలో, మీ కుటుంబానికి సంబంధించిన ఆస్తుల పంపకం విషయం వచ్చే వరకు, అవి పరిష్కరించుకునే వరకు డ్రామారావు, అబద్ధాల రావు, శకుని, శకుని కూతురికి కూడా ఇవ్వాల్సిన వాటాలు ఇవ్వరు. కూతురుకైనా, ఏ ఒక్క ఆరోపణలకైనా అబద్ధాలరావు సమాధానం చెప్పాడా? కాళేశ్వరం, డైరీల గురించి ఎత్తుకుంది. ల్యాండ్ లు ఎలా కబ్జా చేసిందో ఎత్తుకుంది. దేనికైనా సమాధానం చెప్పిండా ఆ శకుని మామ కూతురుకు. నేను వేసే ప్రశ్నలు కాదు. నాదర్గుల్ ల్యాండ్ కు సంబంధించిన దాంట్లో రిజిస్ట్రేషన్ 2014 నీ ప్రభుత్వంలో జరిగింది. 2016 మ్యుటేషన్ చేసింది మీ ప్రభుత్వం. ఎస్ఎల్పీలో 2022లో కౌంటర్ వేయకుంటే, 2026లో కౌంటర్ వేసి కొట్లాడుతుంది మేము. 2021 నుంచి 2022 చివరి వరకు దాని చుట్టూ రేకులు పెట్టించి రోడ్లు వేయించింది మీ టైంలో. ఈ ప్రభుత్వానికి ఏం సంబంధం? ఎందుకు ప్రభుత్వంలోని మంత్రులను, నన్ను ఎందుకు లాగుతున్నావు? ఇంకో విచిత్రమైన ఆరోపణలు చేస్తున్నారు దీంట్లో.. నా కొడుకు హర్షా రెడ్డి గురించి చెబుతాడు. దీంట్లో పార్టనర్ అంటాడు. ఏ మూడు కంపెనీలు దీంట్లో పార్టనర్లు అంటున్నాయో, ఏ కంపెనీలో ఈ భూమిని క్లెయిమ్ చేస్తున్నాయో, ఆ ప్రైవేటు లిమిటెడ్ కంపెనీలలో నా భార్య కానీ, నా కొడుకు కానీ, నా కుటుంబ సభ్యులు కానీ ఎవరైనా ఉంటే.. ఛాలెంజ్.. అబద్ధాలు రావు.. ఏదో మ్యాటర్ తీసుకొచ్చి, అవుట్ డేటెట్ కేస్ తెచ్చి, దాన్ని ఇదిగో అని అబద్ధాన్ని పేపర్ చూపించి చిత్రీకరించొద్దని ఖబర్దార్ అని వేదికగా హెచ్చరిస్తున్నా. ఇక రెండో అంశం వట్టినాగులపల్లిది.. ఇదొక బాగోతం. ఇదొక పచ్చిబూతు. ఇది షా కుటుంబానికి సంబంధించిన కుటుంబ పంచాయితీ. వారందరూ కుటుంబ సభ్యులు. ఎప్పుడో 60-70 సంవత్సరాల క్రితం కొనుకున్న భూమి. కుటుంబానికి సంబంధించిన భూమిలో ఒక పార్టనర్ దగ్గర ఆ ప్రభుత్వానికి సంబంధించిన వాళ్ళ టైంలో జరిగింది ఏదైతే ఉందో.. వట్టినాగులపల్లి కుటుంబ విషయాన్ని ప్రభుత్వానికి అంటగడతారు. ప్రభుత్వ మంత్రులకు, కుటుంబ సభ్యులకు అంటగడతారు. అక్కడ యదార్థం ఏంది? దాంట్లో నీ స్వార్థం ఏంటి? ఏ లాభ ఆక్షేపణ లేకుండా ఈ అబద్ధాల రావు కానీ,ఈ డ్రామాల రావు కానీ, శకుని మామ కానీ లాభ ఆక్షేపణ లేకుండా పుల్ల తీసి ఇటు పెట్టరు. వారికొచ్చిన లాభమేంటో చెబుతాను. షా కుటుంబానికి సంబంధించిన ఒక కుటుంబ సభ్యుడి దగ్గర ఒక కంపెనీ డెవలప్మెంట్ తీసుకుంది. ఆ కంపెనీలో నా కొడుకు కూడా భాగస్వామి. ఆ కంపెనీ డెవలప్మెంట్ కు తీసుకుంటే, ఆ డెవలప్మెంట్ కు సంబంధించిన షా కుటుంబానికి సంబంధించిన ఆస్తి.. ప్రజలంతా వివరాలను చూడాల్సిందిగా విన్నవిస్తున్నా. ఇది వట్టినాగులపల్లిలో వారు చెబుతున్న భూములు. ఈ భూముల్లో ఏందయ్యా అంటే.. మ్యాప్‌లో గ్రీన్ కలర్ సంబంధించినది. ఆ హోమ్, ఈ హోమ్ అని పెద్ద రియల్ ఎస్టేట్ కంపెనీ ఉంది కదా.. అబద్ధాల రావు, డ్రామారావు, శకుని మామకు సంబంధించిన సంస్థ ఆ హోమ్, ఈ హోమ్ అని ఒకటి ఉంటుంది. దానికి సంబంధించిన సంస్థ ఈ గ్రీన్ కలర్ కు సంబంధించింది డెవలప్మెంట్ తీసుకుంది. ఈ బ్లూకలర్ కు సంబంధించింది ఇంకొకరు తీసుకున్నారు. దాంట్లో నా కొడుకు ఒక భాగస్వామి. ఒక ఈ రెడ్ కలర్ కు సంబంధించింది షా కుటుంబం పంచాయితీ ఉంది. అది వారి అన్నదమ్ములది. దీంట్లో ఆనాడు దివంగత నేత రాజశేఖర్ రెడ్డి ఓఆర్ఆర్ ఏర్పాటు చేసేటప్పుడు, ఓఆర్ఆర్ లో సర్వే నెంబర్లకు చెందని కొంత ఆస్తి ప్రభుత్వం సేకరించింది. సేకరించినప్పుడు భూమి తగ్గింది. భూమి ప్రభుత్వం తీసుకున్న తరువాత ఏదైతే బలవంతులు ఉంటారో, ఎవరైతే అధికార పార్టీ అండ ఉంటదో, వారిది నాదని ఫెన్సింగ్ వేసుకొని డిమార్కేషన్ చేసుకుంటారు. అలా చేసుకున్నదే ఈ గ్రీన్ పార్ట్. ఆ హోమ్, ఈ హోమ్ అనే కంపెనీ ఒక ఓనరు దగ్గర నుంచి చేసుకుంది. షా కమ్యూనిటీకి సంబంధించింది కాదు. ఈ ఆ హోమ్ ఈ హోమ్ ఏదైతే ఉందో.. వీళ్ల కోసమని ఈ ఓఆర్ఆర్ పోయిన భూమి తమకు సంబంధం లేదు. మా బిట్ ఇదని ఈ గ్రీన్ పార్ట్ కు సంబంధించిన 21 ఎకరాల 28 గుంటలు పొజిషన్ లోకి వచ్చారు. ఎప్పుడైతే ఓఆర్ఆర్ పోయిందో. అది పోయిన తరువాత ఆ ఓఆర్ఆర్ వాళ్ల షేర్ డిలీట్ చేసుకోకుండా ఆ కుటుంబంలో వచ్చిన సమస్య. దానికి ప్రభుత్వానికి సంబంధం లేదు. 19-08-2023 నాడు సుప్రీం కోర్టు ఆదేశాలనుసారం, ఎన్నికల నోటిఫికేషన్ వస్తుందనగా ఈ భూమిని ఆ శకుని మామకు సంబంధించిన ఆ హోమ్, ఈ హోమ్ అనే కంపెనీ డెవలప్మెంట్ కు తీసుకున్న భూమిని నాలా కన్వర్షన్ ఆ నాటి ప్రభుత్వం చేసింది. ఎన్నికలకు 15 రోజుల ముందు. చేసి దాంట్లో అనేక లావాదేవీలు పెట్టుకొని దాన్ని చుట్టూ ఫెన్సింగ్ చేశారు. రేకులు పెట్టారు. పెట్టి దాన్ని పొజిషన్ లో తీసుకున్నారు. అమాయకుడైన సర్వే నెంబర్ 245, షాకు సంబంధించిన కుటుంబ సమస్య ఏదైతే ఉందో.. ఈ భూమి అతన్ని రెచ్చగొట్టి దాన్ని పరిపరి విధాలుగా చిత్రీకరించారు. దానికి కారణంగా గ్రీన్ లో రావలసిన లావాదేవీలు, యదార్థంగా పోయిన భూమి తగ్గితే వారి షేర్ తగ్గుతుంది. అందుకే షేర్ తగ్గుతుందనే లక్ష్యంతో షా ను రెచ్చగొట్టి ఈ రాద్ధాంతమంతా చేసి.. దీంట్లో ప్రభుత్వానికి, ప్రభుత్వ పెద్దలకు సంబంధం ఉందని దీనికో రంగు వేస్తాడు. దీంట్లో ఇంకో పచ్చి అబద్ధాం ఆడుతాడు. ఇది పల్లవి షా ఎవరైతే రెడ్ కలర్ కు సంబంధించిన ఓనర్లలో ఒక ఓనర్ కూతురు. ఆమె డిస్ట్రిక్ట్ కలెక్టర్ కు లెటర్ రాశారు. సర్వే చేయాల్సిన నోటీసు మాకు అందింది. అసలు ఈ సర్వేకు సంబంధించిన మా భూమి ఇది అని ఆమె నోటీసు అందినట్లు ఆక్నాలెడ్జ్ మెంట్ కు సంబంధించిన విషయం లెటరులో ఉంది. ఆమె స్వయంగా రాసిన లెటర్. వీరేమంటారంటే అసలు వాళ్లు నోటీసు ప్రభుత్వం సర్వే చేస్తున్నట్లు ఇవ్వలేదు. సర్వే చేసేది షా కుటుంబానికి తెలియదని విచిత్రమైన ఆరోపణలు చేస్తున్నారు. అసలు రహస్యంగా మళ్లీ చెబుతున్నా, దీంట్లో నా కొడుకు కేవలం డెవలప్మెంట్ కు తీసుకున్న కంపెనీలో పార్టనర్. అది డెవలప్మెంట్ కు తీసుకున్నాం తప్ప కొనలేదు. దాన్ని సర్వే చేయడానికి నోటీసు ఇస్తుందన్నది వారు. దీంట్లో అబద్ధాల రావు, డ్రామా రావు కంపెనీ ఎంటర్ అవ్వడానికి కారణం ఆ హోమ్, ఈ హోమ్ కు సంబంధించిన కొంత భూమి ఓఆర్ఆర్ పోయింది తగ్గితే, కోరేటర్ తగ్గుతందని దాన్ని ప్రభుత్వంపై రుద్దడం బాధాకరం. గౌరవ కోర్టులో వివాదం ఉంది. కోర్టు ఏ రకమైన తీర్పు ఇస్తే ప్రభుత్వం ఆ తీర్పుకు కట్టుబడి ఉంటుంది. దీంట్లో ప్రభుత్వం ప్రత్యేకమైన ఇంట్రెస్ట్ ఏమి ఉండదు. కొత్వాల్‌గుడా విషయంలో అసెంబ్లీ సాక్షిగా ప్రభుత్వం మీద ఎలా అబద్ధాలు మాట్లాడాడో.. అది కూడా పచ్చిఅబద్ధాలు. అబద్ధాల రావు గురించి ఇది కూడా చెప్తా. దీంట్లో, ఏదైతే కొత్వాల్ గూడలో క్రషర్ కు సంబంధించిన సబ్జెక్ట్. రాఘవ కన్ స్ట్రక్షన్ హైదరాబాద్ లో రేడియల్ రోడ్డు చేస్తోంది. ఆ రేడియల్ రోడ్డు డిపార్టుమెంట్ కు తిరుమల కన్ స్ట్రక్షన్ మెటల్ సప్లై చేస్తోంది. 2007 నుంచే క్రషర్ నడచుకుంటోంది. అక్కడున్న రైతుల దగ్గర ల్యాండ్ లీజుకు తీసుకొని కుమార రాజు అనే అతను క్రషర్ నడుపుకుంటున్నాడు. అందులో ఒక చిన్న ఇల్లు అతనికి ఉంటుంది. పవర్ బిల్లువు కూడా ఉంటాయి. ఎప్పటి నుంచో వస్తున్న కరెంటు బిల్లులు ఎస్టాబ్లిష్‌మెంట్ అయ్యింది. మోకాలికి బోడుగుండుకు ముడివేసి రాఘవ కన్ స్ట్రక్షన్ సంబంధం ఉండదంటాడు. మంత్రి కుటుంబానికి సంబంధం ఉంటుందంటాడు. తిరుమల మెటల్ ఇండస్ట్రీస్ కరెంట్ బిల్లు అక్కడే ఉంటుంది. కరెంట్ ఉంటుంది. జీఎస్టీ రిజిస్ట్రేషన్ డాక్యుమెంట్లు ఇస్తాను. దీనికి సంబంధించిన దాంట్లో ఓఆర్ఆర్ వచ్చిన తరువాత కాలుష్యం గుర్తించి ప్రాంతంలోని క్రషర్లను సీజ్ చేశారు. తీసేయమని ఆదేశించారు. క్రషర్ తీసేసిన తరువాత, రాఘవ కన్ స్ట్రక్షన్ మెటీరియర్ అవసరం ఉందో.. బుద్వేల్ లో వందలాది ఎకరాలు ఆక్షన్ పెట్టారు. ఆ ప్రదేశంలో బండను పగలకొట్టి రోడ్లు వేసి, ఆ రాక్ మక్కుకు సంబంధించిన మక్కుని క్రష్ చేస్తే తిరుమల వారి నుంచి రాఘవ కన్ స్ట్రక్షన్ కొనుకున్నారు. దానికి పూర్తి డాక్యుమెంట్లు ఉన్నాయి. ఆ క్రషర్ ఒరిజినల్ గా కర్నూలులో రాఘవ కన్ స్ట్రక్షన్ క్రషనర్, వర్క్ అయ్యాక అమ్మేటప్పుడు తిరుమల మెటల్ ఇండస్ట్రీ వాల్లు కొనుకున్నారు. క్రషర్ పెట్టుకొని కొత్తగా కోరీలు తిరుమల ఇండస్ట్రీ వారు ఏం చేయలేదు. ఒక బ్లాస్టర్ కూడా చేయకుండా, బుద్వేల్ ల్యాండ్ రోడ్లకు వచ్చే స్పాయిల్ తిరుమల ఇండస్ట్రీ మెటల్స్ వారు క్రష్ చేస్తే రాఘవ వారు కొని వాడుకోవడం జరిగింది. దీంట్లో ఆర్టీఏ కింద అబద్ధాల రావు టీం, డిపార్ట్మెంట్ వాళ్లను లెటర్ అడుగుతారు, దాంట్లో మైనింగ్ వారు, అసెంబ్లీలో ఇదిగో పేపర్ అని చూపించేది, రాఘవ ఎంత సీనరైజ్ కట్టాలని చూపిస్తారు. ఆ మెటల్ కు సంబంధించిన సీనరైజ్ అనేది హెచ్ఆర్డీసీఎల్ రేడియల్ రోడ్ ఫార్మేషన్ చేసే డిపార్ట్మెంట్, వారు రెండు కోట్ల 77 లక్షలు కడతారు, నిన్ననో మొన్ననో మళ్లీ కట్టారు. అయితే క్రషర్ కు , రాఘవ సంస్థకు సంబంధం ఏంటి. మొదటి నుంచి తిరుమల మెటల్ ఇండస్ట్రీ వారిదనేది ఆధారం ఉంది. పూర్తి ఎస్టాబ్లిష్మెంట్ డాక్యుమెంట్ ఉంది. అయితే దీనికి సంబంధించిన దాంట్లో ఏదైతే తిరుమల మెటల్ ఇండస్ట్రీకి సంబంధించిన దాంట్లో జీఎస్టీ, ఇతర రాత్ర కూడా పూర్తి ఆధారాలతో ఉన్న పేపర్లు మీకిస్తా. పవర్ బిల్, ప్రతిదీ ఉంటుంది. రాఘవ కన్ స్ట్రక్షన్ కు, క్రషర్ కు సంబంధం ఏంది? ఎట్లంటవు? అంటే ఇదిగో అధ్యక్ష అని అసెంబ్లీలో చెబతాడు. ఆ అబద్ధాల రావు ఉరి వేయమంటడు.. లీటర్ పెట్రోల్ కొనడానికి వంద రూపాయలు ఉంటుంది కానీ, అగ్గిపెట్ట లేదన్నదాంట్లో అబద్ధం ఎంతుందో.. ఇది కూడా అంత అబద్ధం. నిజాలను అబద్ధాలు, అబద్ధాలను నిజాలుగా చిత్రీకరించాలని తాపత్రయం.గ్రామీణ ప్రాంతాల్లో చిన్న కథ చెప్పుకుంటారు. అటవీ ప్రాంతాల్లో జీవరాశులు ఉంటాయి. జీవరాశులు ఒకరోజు ఒక సింహం, ఒక పంది ఎదురుపడ్డాయంట. సింహం అడవి పంది ఎదురుపడ్డాయంట. పంది ఈ సింహాన్ని రెచ్చగొట్టడానికి ప్రయత్నం చేస్తుందట. నువ్వేం చేయలేవు, నువ్వది చేయలేవు, నువ్విది చేయలేవు. ఎత్తుగా లావుగా ఓ ఉన్నవ్ అని ప్రేలాపనలు పలుకుతుందట. పేలి సింహానికి ఒక స్టేజీలో కోపం వచ్చిందట.. వస్తే సింహం రెండొడగులు ముందుకు వేసేసారికి అడవి పంది పక్కనే పెద్ద బురద గుంటలో పోయి.. మొత్తం బురద పూసుకొచ్చి ఇప్పుడు రమ్మంటుందట. అది బురద రాసుకుంటే, సింహం బురద రాసుకుంటది.. పది సంవత్సరాల్లో ఏదైతే రాష్ట్రాన్ని కొల్లగొట్టి ఆ బురదని ఈ ప్రభుత్వానికి అంటగట్టాలని ఎంత తాపత్రయం పడుతోందో.. ఆ టీం అబద్ధాల రావు గానీ, డ్రామా రావు గానీ, శకుని మామ కానీ ఎలా తాపత్రయ పడుతున్నారో మనకు చాలా స్పష్టంగా కనిపిస్తోంది. అంతేకాదు ఒక్క మూడు అంశాలే కాదు, ప్రతిరోజూ నిరంతరం ఒంటి నిండా విషం నింపుకొని, ఈ విషాన్ని ఎట్ల, మనం ఎట్లా మునిగిపోయం, ఒంటి నిండా ఎలా బురద అంటింది. ధరణిలో జరిగిన అవకతవకలు ఒక్కోటి బయటకు వస్తున్నాయి. ఫోరెన్సిక్ ఆడిట్ లో రెండు జిల్లాలది వచ్చింది. మిగతా జిల్లాలది రాబోతుంది. అవన్నీ పెట్టక ముందే, మనకంటిన బురద వారికి పూస్తే ఇద్దరం బురద రాసుకున్నోళ్లం అవుతామని పగటి కలలు కంటున్నారు మీరు అధికారంలోకి రాకముందు, అధికారంలోకి వచ్చి, అధికారంలో దిగే ముందుకు డ్రామాలరావు కానీ, అబద్ధాల రావు కానీ, శకుని మామ కి కానీ, వారి కుటుంబానికి ఉన్న ఆస్తులెంతా? ఈనాడు మీకున్న ఆస్తులెంత. మీ పార్టీకి దేశంలో ఏ ప్రాంతీయ పార్టీకి లేని నిధులు ఎక్కడి నుంచి వచ్చాయి? మీరంటున్నారు అసెంబ్లీలో అబద్ధాలు రావు అంటున్నారు.. డ్రామారావు చప్పట్లు కొడతారు. రాఘవ కన్ స్ట్రక్షన్స్ ఎవరిదో మీకు తెలియదా అని అడుగుతున్నారు. రాఘవ కన్ స్ట్రక్షన్ మోచేతి నీరు తాగినోళ్లు మీరు. ఎవరిదో ప్రజలకు తెలుసో లేదో కానీ, ఈ అబద్ధాల రావు, డ్రామా రావుకు బాగా తెలుసు. అంతేకాదు మాయమాటలు చెప్పి, తడి బట్టతో నా గొంతు కోసిన తరువాత, నీ పార్టీకి ఇదే రాఘవ కన్ స్ట్రక్షన్ నుంచి అధికారికంగా కోటి రూపాయలు ఇచ్చానని మరచిపోయావా అబద్ధాల రావు. అప్పుడే తిన్నింటి వాసాలు లెక్కపెడుతున్నావా డ్రామాలరావు? మోచేతి నీళ్లంటే కోటి రూపాయలతో కాదు. ఈస్టోరీ మీ అంతరాత్మకు తెలుసు. అంతేకాదు ముఖ్యమంత్రి శాసనసభ సమావేశంలో డైరెక్టుగా చెప్పారు.. మీకు చాలెంజ్ విసిరారు. ఈ ప్రభుత్వంలో ఉండి ఏ మైనింగ్ కు రాఘవ కన్ స్ట్రక్షన్ సంబంధం ఉందని.. రోడ్లకు మెటల్ పంపే కంపెనీ మీద సీబీసీఐడీ ఎంక్వైరీ వేస్తూ, ప్రభుత్వంలో ఉన్న ఒక సభ్యుడిపై ఆరోపణలు చేస్తే, చిత్తశుద్ధితో ముఖ్యమంత్రి గారు ఆ కంపెనీకే కాదు, విదేశాలకు వేలాది కోట్ల రూపాయల సంపద తరలించిన కంపెనీలపై కూడా సీబీసీఐడీ విచారణ. 2014 తెలంగాణ ఏర్పడినప్పటి నుంచి ఇప్పటి వరకు జరిగిన గనుల శాఖ పది సంవత్సరాల పాలనలో అబద్ధా లరావు, డ్రామారావు, శకుని మామ ముగ్గురే మంత్రులు. ఈ ముగ్గురు ఎన్ని సెక్టార్లలో దోచుకున్నారో ప్రతిదీ ఈ సీబీసీఐడీ ద్వారా ఎంక్వైరీలో వస్తుంది. అంతేకాదు ముఖ్యమంత్రి నాయకత్వంలోని ఈ ప్రభుత్వం పారదర్శకంగా ఉంటుందో చూడండి. వట్టినాగులపల్లిలో ఒక వ్యక్తి కంప్లైంట్ ఇస్తే.. ఎవరి పేరైతే దాంట్లో రాశారో దాన్ని కూడా ప్రభుత్వంలో ఉన్నా మీలాగా వారి పేర్లు తీయకుండా ఎఫ్ఐఆర్ చేసింది. అది మా చిత్తశుద్ధికి నిదర్శనం, మీలాగా ప్రభుత్వంలో ఉన్నారని, ప్రభుత్వ పెద్దలు కంప్లైంట్ ఇచ్చిన మాత్రంలో ఆ పేర్లు తీసేయాలని ఎవరు చెప్పలేదు. చెప్పరు కూడా. అయినా యాజిటిజ్ గా ఉన్న పేర్లు ఎఫ్ఐఆర్ చేశారు. రేపు విచారణలో.. కోర్టు పరిధిలో ఉన్న అంశంపై ఎక్కువ మాట్లాడను. విచారణలో చేసిందెవరో, చేయించిన దాని వెనుక ఎవరి పాత్ర ఉందో, ఏ హోమ్ పాత్ర ఉందో.. ఆ హోమ్ కు వత్తాసు పలికేదెవరో తప్పకుండా వస్తుంది. గ్రామీణ ప్రాంతాల్లో ఇంకో సామెత ఉంది. గజ్జికుక్క.. ఊళ్లో ఒక సావు, ఒక శుభ అశుభ కార్యం జరుగుతుంటే వంటలు ఏర్పాటుచేస్తారు. వంటలు చేసేటప్పుడు కొన్ని గజ్జి కుక్కలు ఉంటాయి అక్కడ. ఆ గజ్జి కుక్కను వంటల దగ్గరకు రావొద్దని వంట వారు పారద్రోలాలని చూసి ఆ గజ్జి కుక్కు పోతుందా. అక్రమ ఆస్తులు, సంపాదన కోసం వంటల్లాంటి ప్రభుత్వ సొమ్మును కొల్లగొట్టాలని, ఇంకా దౌర్జన్యం చేసి బెదిరించి భయపెట్టి, అధికారంలో మేమే ఉన్నామని పరిపరి విధాలుగా ఆలోచిస్తూ, ఇంకా అధికార దర్పాన్ని ప్రదర్శించాలని చూస్తే గజ్జికుక్కు పట్టిన గతే పడుతుంది. వారి అక్రమ ఆస్తులను కాపాడుకోవడం కోసం, భయభ్రాంతులను చేయాలని ఇలా తాటాకు చప్పుళ్లు చేస్తేనో, ఇలా కారుకూతలు కూస్తేనో, ఇందాక చెప్పిన గజ్జికుక్క, అడవి పందిలా చేస్తేనో ప్రభుత్వం భయపడదు. చాలా స్పష్టంగా చెబుతున్న, అడవి పంది ఎలా బురదను పూసుకొచ్చి సింహానికి పూయాలని తాపత్రయ పడితే, ఆ సింహం తిరగబడి అడవి పందిని బురదలోంచి లేకుండా తొక్కి చూపిస్తుంది. మీ అక్రమాలు చిట్టా మీ భూదందాల చిట్టా, మీ అధికారంలో ఉన్నప్పుడు చేసిన లిస్టులు ఒక్కొక్కటి మా మిత్రల్ను ఇస్తున్నారు. ఒక్కొక్కటి బయటకు తీసే సందర్భంగా తప్పకుండా తొందర్లో ఉంటుంది. ప్రభుత్వం చిత్తశుద్ధితో పని చేస్తోంది "అని అన్నారు



# రాత్రంతా ఉంచిన పాల గిన్నెను 2 నిమిషాల్లో ఎలా శుభ్రం చేయాలో మీకు తెలుసా



రాత్రంతా బయట ఉంచిన పాల గిన్నెను శుభ్రం చేయడం నిజంగా కష్టమే. పాలు విరిగిపోయినప్పుడు లేదా పాలతో గిన్నెలో అలాగే ఉంచినప్పుడు పాలకు సంబంధించిన మీగడ గిన్నెకు గట్టిగా అతుక్కుపోతుంది. సాధారణంగా కడగడం చాలా కష్టం. అయితే, ఈ మరకలను సులభంగా తొలగించగల కొన్ని ఇంటి నివారణలు ఉన్నాయి.

**1. వేడి నీరు, బేకింగ్ సోడా :** ముందుగా గిన్నెలో వేడి నీటిని పోసి కాసేపు నాననివ్వండి. తరువాత 1 టీస్పూన్ బేకింగ్ సోడా చల్లుకోండి. కొద్దిసేపు ఆగి స్పాంజ్ లేదా గట్టి బ్రష్ తో రుద్దండి. ఇది ఎండిన పాలు సులభంగా బయటకు రావడానికి సహాయపడుతుంది.

2. నిమ్మరసం లేదా వెనిగర్ ఉపయోగించడం నిమ్మరసం లేదా తెల్ల వెనిగర్ సహజ ఆమ్లంగా పనిచేస్తుంది. ఇది పాల ప్రోటీన్ పొరపై బాగా పనిచేస్తుంది. గిన్నెలో నిమ్మరసం లేదా వెనిగర్ పోసి 15-20 నిమిషాలు అలాగే ఉంచండి. తర్వాత స్క్రబ్ చేసి శుభ్రం చేసుకోండి.

3. ఉప్పు, వేడి నీరు ఒక సహజ స్క్రబ్బర్. గోరువెచ్చని నీటితో కొంచెం ఉప్పు కలిపి, ఆ నీటితో గిన్నెను నానబెట్టండి. తర్వాత ఎండిన పాలను రుద్దండి.

4. ఒక గిన్నెలో కొంచెం డిష్ వాషింగ్ లిక్విడ్, వేడి నీటిని పోసి రాత్రంతా నానబెట్టినట్లయితే, ఉదయం సులభంగా కడగవచ్చు. పాల వాసనను కూడా తొలగిస్తుంది.

5. పాత టూత్ బ్రష్ లేదా స్పాంజ్ ఉపయోగించండి . మీ చేతులు చేరలేని మూలల్లో పాత టూత్ బ్రష్ ఉపయోగించండి. ఇది మూలలకు అంటుకున్న ఎండిన పాలను తొలగించడానికి కూడా సహాయపడుతుంది. కడిగిన తర్వాత పూర్తిగా ఆరబెట్టండి. లేకుంటే వాసన అలాగే ఉండవచ్చు. రాత్రిపూట పాల పాత్రను బాగా కడిగితే తర్వాత ఎలాంటి సమస్యలు ఉండవు. పాలను స్టీల్ లేదా గాజు పాత్రలో నిల్వ చేయడం వల్ల శుభ్రం చేయడం సులభం. ఎండిన పాల గిన్నెను రాత్రంతా శుభ్రం చేయడం మొదట్లో కష్టంగా అనిపించవచ్చు. కానీ పైన పేర్కొన్న చిట్కాలను పాటిస్తే అది సులభం అవుతుంది. మీకు కావలసిందల్లా కొంచెం ఓపిక, సరైన విధానం. మీరు క్రమం తప్పకుండా శుభ్రపరచడం కొనసాగిస్తే, భవిష్యత్తులో మీరు అలాంటి సమస్యలను ఎదుర్కోవాల్సిన అవసరం ఉండదు.

# కష్టాలతో విసిగిపోయారా.. నిజంగా జీవితాన్ని గెలవాలంటే ఇలా మారి చూపించండి

జీవితంలో ఎత్తు పల్లాలు అనివార్యం. అవి మనల్ని బలపరిచే మెట్ల వంటివి. వైఫల్యాలను సవాళ్లుగా, విజయాలను ప్రోత్సాహంగా భావించండి. సానుకూల దృక్పథం, కృషి, సహనంతో జీవిత నిచ్చెనను ఎక్కండి. ప్రతి అడుగు మీకు కొత్త గమ్యాన్ని చూపిస్తుంది. ఈ ఎత్తు పల్లాలను స్వీకరించి, మీ జీవితాన్ని విజయవంతంగా, సంతోషంగా మార్చుకోండి. ఇందుకు ఈ సీక్రెట్ టిప్స్ మీకు ఉపయోగపడతాయి. జీవితం ఒక సుదీర్ఘ ప్రయాణం, ఇందులో ఎత్తు పల్లాలు సహజం. విజయాలు, వైఫల్యాలు, సంతోషాలు, బాధలు ఈ ప్రయాణంలో భాగమే. ఈ ఎత్తు పల్లాలు జీవిత మెట్లపై మనం ఎక్కే మెట్ల వంటివి. ప్రతి అడుగు మనల్ని కొత్త అనుభవాల వైపు, బలమైన వ్యక్తిత్వం వైపు నడిపిస్తుంది. జీవితంలోని ఈ ఎత్తు పల్లాలను సానుకూల దృక్పథంతో ఎలా స్వీకరించాలో, అవి మనల్ని ఎలా ఉన్నతంగా నిలబెడతాయో తెలుసుకుందాం.



ఎత్తు పల్లాలు.. జీవితంలో అనివార్యం

జీవితంలో ప్రతి వ్యక్తి విజయాలను, వైఫల్యాలను ఎదుర్కొంటాడు. విజయం మనలో ఆత్మవిశ్వాసాన్ని నింపితే, వైఫల్యం ఓపికను, సహనాన్ని నేర్పిస్తుంది. ఈ రెండూ లేకపోతే జీవితం రుచిహీనంగా మారుతుంది. ఒక విజయవంతమైన వ్యక్తి కథను చూస్తే, దాని వెనుక అనేక వైఫల్యాలు, సవాళ్లు దాగి ఉంటాయి. ఉదాహరణకు, థామస్ ఎడిసన్ వేల సార్లు విఫలమైన తర్వాతే బల్బును కనుగొన్నాడు. వైఫల్యం అతన్ని ఆపలేదు, బదులుగా కొత్త మార్గాలను చూపించింది.

వైఫల్యం: ఒక అవకాశం

వైఫల్యాన్ని చాలామంది ప్రతికూలంగా చూస్తారు. కానీ, వైఫల్యం అనేది కొత్త పాఠాలను నేర్చుకునే అవకాశం. ఇది మన బలహీనతలను తెలియజేస్తుంది, మనలో మెరుగైన వ్యక్తిని తీర్చిదిద్దుతుంది. ఒక పరీక్షలో విఫలమైన విద్యార్థి మరింత కష్టపడి, తన లోపాలను సరిదిద్దుకుని విజయం సాధిస్తాడు. అదే విధంగా, వ్యాపారంలో నష్టపోయిన వ్యక్తి కొత్త వ్యూహాలతో మరింత బలంగా తిరిగి వస్తాడు. వైఫల్యం మనల్ని నిరాశపరచడానికి కాదు, మనల్ని మరింత దృఢంగా నిలబెట్టడానికి.

విజయం: కృషి ఫలం

విజయం అనేది కష్టపడిన వారికి లభించే బహుమతి. ఇది మనలో ఆనందాన్ని, ఆత్మవిశ్వాసాన్ని నింపుతుంది. అయితే, విజయం శాశ్వతం కాదు. దానిని నిలబెట్టుకోవడానికి నిరంతర కృషి, నేర్చుకునే తత్వం అవసరం. ఒక విజయవంతమైన వ్యక్తి తన విజయాన్ని గర్వంగా భావించకుండా, దానిని మరింత ఎదగడానికి ఒక మెట్టుగా భావించాలి. ఉదాహరణకు, ఒక క్రీడాకారుడు ఒక పోటీలో గెలిచిన తర్వాత మరింత కష్టపడి, కొత్త లక్ష్యాలను సాధిస్తాడు.


ఎత్తు పల్లాలను స్వీకరించడం

జీవితంలో ఎత్తు పల్లాలను సానుకూల దృక్పథంతో స్వీకరించడం చాలా ముఖ్యం. ఈ క్రింది చిట్కాలు ఈ ప్రయాణంలో సహాయపడతాయి. ప్రతి అనుభవం ఒక పాఠంగా భావించండి. వైఫల్యం వచ్చినప్పుడు నిరాశ చెందకుండా, దాని నుండి నేర్చుకోండి. చిన్న చిన్న లక్ష్యాలను నిర్దేశించుకోండి. ప్రతి లక్ష్య సాధన మీకు ఆత్మవిశ్వాసాన్ని ఇస్తుంది. విజయం రాత్రికి రాత్రి సాధ్యం కాదు. సహనంతో, క్రమశిక్షణతో ముందుకు సాగండి. కుటుంబం, స్నేహితులు, గురువుల మద్దతు తీసుకోండి. వారి సలహాలు, ప్రోత్సాహం మీ బలాన్ని పెంచుతాయి. ఒత్తిడిని తగ్గించడానికి ధ్యానం, వ్యాయామం, ఆరోగ్యకరమైన జీవనశైలిని అనుసరించండి.

జీవితాన్ని ఇలా గెలిచేయండి..


జీవితం అనేది ఒక నిచ్చెన లాంటిది. ప్రతి ఎత్తు, ప్రతి పల్లం ఒక మెట్టు. ఈ మెట్లను ఎక్కడానికి ధైర్యం, సహనం, నమ్మకం అవసరం. ఒక మెట్టు జారినా, మరో మెట్టును గట్టిగా పట్టుకోవడం నేర్చుకోవాలి. ప్రతి అడుగు మనల్ని ఉన్నత శిఖరాల వైపు నడిపిస్తుంది. ఉదాహరణకు, ఒక వ్యాపారి నష్టాలను ఎదుర్కొని, కొత్త వ్యూహాలతో మళ్లీ విజయం సాధించాడు. అదే విధంగా, ఒక విద్యార్థి పరీక్షలో విఫలమై, మరింత కష్టపడి ఉత్తీర్ణత సాధించాడు. ఈ కథలు మనకు ఒకటే చెబుతాయి. మనం ఆగిపోకపోతే ఎత్తు పల్లాలు మనల్ని ఆపలేవు

# ఆవులు ప్లాస్టిక్ తింటే ఏమవుతుందో తెలుసా దీని గురించి మీరెప్పుడైనా ఆలోచించారా



నిత్య జీవితంలో ప్లాస్టిక్ ఒక భాగమైపోయింది. దీని వాడకాన్ని మనం తగ్గించలేకపోతున్నాం. ఆహార వినియోగం, నిల్వ నుంచి ప్రతి దశలో ప్లాస్టిక్‌ను ఉపయోగిస్తున్నాం. అంతేకాదు మనం ప్లాస్టిక్ వాడిన తర్వాత ఎక్కడ పడితే అక్కడ పారేస్తున్నాం కూడా. అయితే మన చుట్టూ ఉన్న జంతువులు తెలియకుండానే ఈ కవర్లను తిని.. ప్లాస్టిక్ ఆరోగ్యాన్ని నాశనం చేస్తుందనేది కాదనలేని సత్యం. అయినప్పటికీ మనం నిత్య జీవితంలో దాని వాడకాన్ని తగ్గించలేకపోతున్నాం. మనం ఆహార వినియోగం, నిల్వ నుంచి ప్రతి దశలో ప్లాస్టిక్‌ను ఉపయోగిస్తున్నాం. అంతేకాదు మనం ప్లాస్టిక్ వాడిన తర్వాత ఎక్కడ పడితే అక్కడ పారేస్తున్నాం కూడా. అయితే మన చుట్టూ ఉన్న జంతువులు తెలియకుండానే ఈ కవర్లను తిని ప్రాణాలు కోల్పోతున్నాయి. ఇందులో ఆవుల సంఖ్య అత్యధికం. ఇది ఇప్పటి సమస్య కాదు.. ఈ సమస్య చాలా సంవత్సరాలుగా ఆవుల పాలిట శాపంగా మారింది. ఆవులు ప్లాస్టిక్ తినడం మంచిది కాదని అందరికీ తెలుసు. కానీ వాటిని ఎలా నిరోధించాలో? ఆవులకు ఎలాంటి ప్రమాదాన్ని కలిగిస్తుందో? చాలా మందికి అవగాహన లేకపోవడం దురదృష్టకరం. ఆవులు ప్లాస్టిక్ తింటే ఏమవుతుందో ఇక్కడ తెలుసుకుందాం.. నేటికీ ప్లాస్టిక్ అనేక పశువుల మరణాలకు కారణమవుతోంది. మేత మేసే సమయంలో ఆవులు రోడ్లపై పడి ఉన్న ప్లాస్టిక్ వ్యర్థాలను తినే ధోరణి పెరుగుతోంది. ప్లాస్టిక్ తినడం వల్ల చనిపోయిన జంతువుల కళేబరాలను కాకులు, గద్దలు కూడా ముట్టుకోవు. అంతేకాకుండా ఆవులను ప్లాస్టిక్ తినవద్దని మనం చెప్పలేం. వాటికి మానవ భాష అర్థంకాదు. అయితే ప్లాస్టిక్ వాడకాన్ని తగ్గించడం ద్వారా మనం ఈ సమస్యను నివారించవచ్చు. మనం వీలైనంత వరకు ప్లాస్టిక్‌లోని ఆహారాన్ని తినాలి. జంతువులకు ఆహారంగా వాటిని పారవేయడం మానేయాలి. అప్పుడే ఇలాంటి సమస్యలు తీవ్రతరం కాకుండా నిరోధించవచ్చు. ఆవులు ప్లాస్టిక్ తింటే ఏమవుతుందంటే..? కడుపులో ప్లాస్టిక్‌లు జీర్ణం కావు. దీనివల్ల పశువులు చనిపోతాయి. ప్లాస్టిక్ వ్యర్థాలు తినడం వల్ల చనిపోయే జంతువులలో, ఆవుల సంఖ్య మరింత ఎక్కువ. ఆవుల దవడల నిర్మాణం వాటికి ఏమి తింటున్నాయో తెలియదని విధంగా ఉంటుంది. అవి ఆహారాన్ని నమిలినప్పటికీ, వాటి పెదవులు వ్యర్థాలను గుర్తించేంత సున్నితంగా ఉండవు. దీని కారణంగా ఆవులు ప్లాస్టిక్‌ను తింటున్న విషయాన్ని అవి గ్రహించలేవు. పైగా వాటికి వాంతులు చేసుకోవడం రాదు. దీంతో ఆవుల కడుపులో ప్లాస్టిక్ వ్యర్థాలు పేరుకుపోయి ఇతర ఆహారాన్ని తినడానికి వీలు లేకుండా ఉంటుంది. ప్లాస్టిక్ మాత్రమే కాదు చనిపోయిన ఆవుల కడుపులో పదునైన ఇనుప ముక్కలు, మేకులు కూడా కనిపిస్తాయి. ఇటువంటి లోహ వ్యర్థాలు ఆవుల కడుపు, ప్రేగులలోకి ప్రవేశించి వాటి ప్రాణాలను హరిస్తున్నాయి.

# సైలెంట్ కిల్లర్ ప్రాణాలు తీస్తుంది వేసవిలో మీ గుండె జర భద్రం ఎందుకంటే



శీతాకాలంలోనే కాదు, వేసవిలో కూడా గుండె ఆరోగ్యం పట్ల శ్రద్ధ వహించాల్సిన అవసరం ఉందని వైద్య నిపుణులు హెచ్చరిస్తున్నారు.. గుండెపోటు ప్రమాదం వేసవిలో ఎంత ఉంటుందో శీతాకాలంలో కూడా అంతే ఉంటుంది. కాబట్టి, ఇప్పటికే గుండె రోగులుగా ఉన్నవారు వేసవిలో కూడా తమ గుండె ఆరోగ్యం పట్ల ప్రత్యేక శ్రద్ధ తీసుకోవాలి. వేసవిలో గుండెపై ఎక్కువ ఒత్తిడి కలిగేలా ఎలాంటి పనులు చేయకూడదు.. ఇది కాకుండా, వేసవిలో గుండెపోటు కేసులు.. గుండె ఆరోగ్యాన్ని కాపాడుకోవడానికి ఇంకా ఏమి చేయాలి.. నిపుణులు ఏం చెబుతున్నారు.. ఈ వివరాలను తెలుసుకోండి.. వేసవిలో ఎక్కువసేపు ఎండలో ఉండి కష్టపడి పనిచేసే వారికి గుండెపోటు వచ్చే ప్రమాదం పెరుగుతుంది.. చిన్న నిర్లక్ష్యం కారణంగా మిమ్మల్ని ఆసుపత్రిలో చేర్చే ప్రమాదం ఉంది. అందువల్ల, వేసవితోపాటు శీతాకాలంలో గుండె ఆరోగ్యాన్ని జాగ్రత్తగా చూసుకోవడం చాలా ముఖ్యం. వేసవిలో మీ ఆహారం, జీవనశైలిలో స్వల్ప మార్పులు చేయడం ద్వారా, మీరు మీ హృదయాన్ని ఆరోగ్యంగా ఉంచుకోవచ్చు. శీతాకాలంలో గుండె ధమనులు ప్రభావితమైనట్లే, వేసవిలో కూడా అవే ప్రభావితమవుతాయి. రెండింటికీ కారణాలు ఖచ్చితంగా భిన్నంగా ఉన్నప్పటికీ.. గుండె సమస్యలు మాత్రం పెరుగుతాయని నిపుణులు చెబుతున్నారు.. కాబట్టి, వేసవిలో కూడా గుండె ఆరోగ్యాన్ని పర్యవేక్షించాలని సూచిస్తున్నారు.

### వేసవిలో పెరుగుతున్న గుండె సమస్యలు.. నిపుణులు ఏం చెబుతున్నారంటే..

వేసవిలో ఎక్కువసేపు ఎండలో ఉండటం గుండె ఆరోగ్యానికి మంచిది కాదని సీనియర్ కార్డియాలజిస్ట్ డాక్టర్ సునీల్ కత్యాల్ అంటున్నారు. ఇది మీ శరీరాన్ని వేడి చేస్తుంది.. ఈ పరిస్థితుల్లో శరీరాన్ని చల్లగా ఉంచడానికి, శరీరంలోని అన్ని భాగాలకు రక్తాన్ని సరఫరా చేయడానికి గుండె ఎక్కువగా పనిచేయాల్సి వస్తుంది. అంటే గుండె వేగంగా కొట్టుకుటుంది.. దీనివల్ల గుండెపై మరింత భారం పెరుగుతుంది. ఇది కాకుండా, మీరు ఎక్కువగా పని చేస్తే, మీకు చెమట ఎక్కువగా పడుతుంది.. దీంతో మీరు డీహైడ్రేషన్ బాధితుడిగా కూడా మారవచ్చు. అలాంటి పరిస్థితులలో గుండెపై ఒత్తిడి కూడా పెరుగుతుంది. దీని కారణంగా, గుండె రోగులకు ఆంజినా (ఛాతీలో నొప్పి, ఒత్తిడి లేదా బిగుతుగా అనిపించే అనుభూతి), గుండెపోటు వచ్చే ప్రమాదం ఉంది. అందువల్ల, మీ శరీరం వేడెక్కకుండా కాపాడుకోవడం చాలా ముఖ్యం.. ఎక్కువ వ్యాయామం లేదా పని చేయడం ప్రమాదకరమని వైద్య నిపుణులు చెబుతున్నారు.


### మీ హృదయాన్ని జాగ్రత్తగా చూసుకోండి..

వేసవిలో మిమ్మల్ని మీరు హైడ్రేటెడ్ గా ఉంచుకోవడం ద్వారా మంచి గుండె ఆరోగ్యాన్ని కాపాడుకోవచ్చు. దీని కోసం, ఎక్కువసేపు ఎండలో ఉండకండి.. మీ ఆహారాన్ని మార్చుకోండి. వేసవిలో చాలా తేలికైన, సులభంగా జీర్ణమయ్యే ఆహారాన్ని తినాలి. ఆహారంలో ఎక్కువ ద్రవ పదార్థాలు ఉండాలి. కాలానుగుణ పండ్లను తినడం ద్వారా కూడా మీరు హైడ్రేటెడ్‌గా ఉండగలరు.

### మద్యం ధూమపానం నుండి దూరంగా ఉండండి

దీనితో పాటు, ఎండాకాలంలో మద్యపానం, ధూమపానానికి దూరంగా ఉండాలి.. మద్యం %-% పొగాకు కూడా గుండె ఆరోగ్యాన్ని దెబ్బతీస్తాయి. ఎండలో చల్లగా ఉండటానికి ప్రయత్నించండి. దీనితో పాటు, ఒత్తిడికి దూరంగా ఉండండి. కొన్ని సందర్భాల్లో ఛాతీలో అసౌకర్యం, నొప్పి.. తీవ్ర అలసట.. లాంటివి గమనిస్తే వెంటనే మీ వైద్యుడిని సంప్రదించండి..

# అరటి కాండంలో దాగిన ఆరోగ్య రహస్యం.. కిడ్నీ వ్యాధులున్న వారికి ఇది దివ్యౌషధం



అరటి కాండం జీర్ణక్రియ, మూత్రపిండాల ఆరోగ్యం, బరువు నిర్వహణ, రక్తపోటు నియంత్రణకు అద్భుతమైన ఆహారం. ఫైబర్, పొటాషియం, యాంటీఆక్సిడెంట్స్ కలిగి వేసవిలో ఆరోగ్యాన్ని కాపాడుతుంది. రోజువారీ ఆహారంలో చేర్చడం ఎంతో ప్రయోజనకరం. మొండి వ్యాధులను సైతం తరిమికొట్టేయగల శక్తి దీనికుంది. పలు రకాల ఆరోగ్య సమస్యలకు దీంతో చెక్ పెట్టేయొచ్చు. ఏ సమస్యలకు ఇది ఎలా పనిచేస్తుందో తెలుసుకుందాం.. వేసవిలో ఆరోగ్యాన్ని కాపాడుకోవడానికి సహజంగా దొరికే ఆహార పదార్థాలు కీలక పాత్ర పోషిస్తాయి. అరటి కాండం అటువంటి ఆరోగ్య గని. ఫైబర్, పొటాషియం, యాంటీఆక్సిడెంట్స్ సమృద్ధిగా ఉన్న ఈ పదార్థం జీర్ణక్రియ, మూత్రపిండాల ఆరోగ్యం, బరువు నిర్వహణకు అద్భుతంగా తోడ్పడుతుంది. సులభంగా లభించే ఈ ఆహారాన్ని రోజువారీ జీవనంలో చేర్చి శరీరాన్ని ఉత్తేజపరుచుకోండి.

### పోషక విలువలు

అరటి కాండం నీటి శాతం (95%) ఎక్కువగా కలిగి తక్కువ కేలరీలు (100 గ్రా.కు 30 కేలరీలు) అందిస్తుంది. ఫైబర్ (1.5-2 గ్రా./100 గ్రా.), పొటాషియం (300-400 మి.గ్రా.), విటమిన్ బి6, విటమిన్ సి సమృద్ధిగా ఉంటాయి. యాంటీఆక్సిడెంట్స్, ఖనిజాలు కలిగి శరీర ఆరోగ్యానికి తోడ్పడుతుంది.

### జీర్ణక్రియకు సహాయం

అధిక ఫైబర్ కంటెంట్ జీర్ణక్రియను మెరుగుపరుస్తుంది. మలబద్ధకం నివారిస్తుంది. గట్ బ్యాక్టీరియా సమతుల్యం చేస్తుంది. కడుపు ఉబ్బరం, అసౌకర్యాన్ని తగ్గిస్తుంది. రోజువారీ ఆహారంలో చేర్చడం జీర్ణ వ్యవస్థను ఆరోగ్యంగా ఉంచుతుంది.

### మూత్రపిండాల ఆరోగ్యం

పొటాషియం, నీటి శాతం అధికంగా ఉండటం మూత్రపిండాల పనితీరును మెరుగుపరుస్తుంది. కిడ్నీ స్టోన్స్ నివారణకు సహాయపడుతుంది. శరీరంలోని వ్యర్థ పదార్థాలను తొలగిస్తుంది. మూత్ర మార్గ ఇన్ఫెక్షన్ల ప్రమాదాన్ని తగ్గిస్తుంది. రసం రూపంలో తీసుకోవడం ఈ ప్రయోజనాలను పెంచుతుంది.

### బరువు నిర్వహణ

తక్కువ కేలరీలు, అధిక ఫైబర్ కలిగి బరువు తగ్గడానికి అనువైనది. ఆకలిని నియంత్రిస్తుంది. ఎక్కువసేపు కడుపు నిండిన భావన కలిగిస్తుంది. రక్తంలో చక్కెర స్థాయిలను సమతుల్యం చేస్తుంది. ఆహారంలో సలాడ్‌గా, కూరగా చేర్చడం ప్రయోజనకరం.


### రక్తపోటు నియంత్రణ


పొటాషియం రక్త నాళాలను సడలించి రక్తపోటును తగ్గిస్తుంది. గుండె ఆరోగ్యానికి తోడ్పడుతుంది. యాంటీఆక్సిడెంట్స్ శరీరంలో ఆక్సీకరణ ఒత్తిడిని తగ్గిస్తాయి. రోజువారీ తీసుకోవడం హైపర్‌టెన్షన్‌ను నియంత్రిస్తుంది.

### ఉపయోగించే విధానాలు


అరటి కాండాన్ని కూరగా, సలాడ్‌గా, రసంగా తీసుకోవచ్చు. రసం తయారీకి కాండాన్ని సన్నగా తరిగి, నీటితో కలిపి జ్యూసర్‌లో వేయండి. కొద్దిగా నిమ్మరసం, ఉప్పు కలపడం రుచిని పెంచుతుంది. కూరలో ఉల్లిపాయలు, మసాలాలతో కలిపి వండవచ్చు.

# వామ్మో ఏనుగు కలలో కనిపించిందా త్వరలో మీకు జరిగేది ఇదేనట





సాధారణంగానే మనందరికీ కలలు రావటం సహజం. అయితే, కొందరికీ కలలో పర్వతాలు .. నదులు .. అడవులు .. జంతువులు కనిపిస్తుంటాయి. అలాంటి కలల్లో అప్పుడప్పుడు పులులు .. సింహాలు, ఏనుగులు కూడా కనిపిస్తుంటాయి. అలాంటి జంతువులు కలలో కనిపించినప్పుడు సాధారణంగానే భయపడుతుంటారు. కొందరు ఆ కలను మరుసటి రోజు ఉదయం ఇతరులతో పంచుకుంటారు. మరికొందరు ఎదుటివారికి చెబితే ఏం జరుగుతుందోననే ఆందోళనకి లోనవుతుంటారు. అయితే కలలో ఏనుగు కనిపిస్తే ఏమౌతుందో తెలుసా..? స్వప్న శాస్త్రం ప్రకారం, కలలు అనేది కొన్ని సంకేతాలను తెలియజేస్తాని చెబుతారు. ఆయా కల ఆధారంగా మంచి, చెడు అంచనా వేస్తారు. కొందరికి కలలో ఏనుగు తరచుగా కనిపిస్తుంది. అయితే మీకు కలలో ఏనుగు వస్తే, మీ దశ తిరగనుందని అర్థం అంటున్నారు జ్యోతిశాస్త్ర నిపుణులు. మీరు ఎదుర్కొంటున్న ఆర్థిక సమస్యలన్నీ తొలగిపోతాయని అంటున్నారు. స్వప్న శాస్త్రం ప్రకారం, కలలు అనేది కొన్ని సంకేతాలను తెలియజేస్తాని చెబుతారు. ఆయా కల ఆధారంగా మంచి, చెడు అంచనా వేస్తారు. కొందరికి కలలో ఏనుగు తరచుగా కనిపిస్తుంది. అయితే మీకు కలలో ఏనుగు వస్తే, మీ దశ తిరగనుందని అర్థం అంటున్నారు జ్యోతిశాస్త్ర నిపుణులు. మీరు ఎదుర్కొంటున్న ఆర్థిక సమస్యలన్నీ తొలగిపోతాయని అంటున్నారు.



**1 / 5**

కలలో ఏనుగు కనిపించటంతో ఏదో విధంగా మీకు ధనలాభం గోచరిస్తుందని అర్థం అంటున్నారు నిపుణులు. ఇలాంటి కలలు రావటం అంటే మీరు త్వరగా ధనవంతులు కాబోతున్నారని సంకేతం అంటున్నారు. లేదా మీకు ఎలాంటి ఆర్థిక సమస్యలు ఉండవని ముందుగా మీకు అందుతున్న శుభ సంకేతం అంటున్నారు. కలలో ఏనుగు కనిపించటంతో ఏదో విధంగా మీకు ధనలాభం గోచరిస్తుందని అర్థం అంటున్నారు నిపుణులు. ఇలాంటి కలలు రావటం అంటే మీరు త్వరగా ధనవంతులు కాబోతున్నారని సంకేతం అంటున్నారు. లేదా మీకు ఎలాంటి ఆర్థిక సమస్యలు ఉండవని ముందుగా మీకు అందుతున్న శుభ సంకేతం అంటున్నారు.

**2 / 5**

కలలో ఏనుగు కనిపిస్తే మంచిదేనని ఆధ్యాత్మిక గ్రంథాలు చెబుతున్నాయి. ఏనుగు కుంభస్థలం .. లక్ష్మీదేవి నివాస స్థానంగా చెబుతారు. అందువలన కలలో ఏనుగు దర్శనం వలన సంపదలు లభిస్తాయని అంటారు. ఏనుగును దర్శించుకోవడం వలన దారిద్ర్యం .. దుఃఖం దూరమవుతాయని జ్యోతిశాస్త్ర నిపుణులు చెబుతున్నారు. కలలో ఏనుగు కనిపిస్తే మంచిదేనని ఆధ్యాత్మిక గ్రంథాలు చెబుతున్నాయి. ఏనుగు కుంభస్థలం .. లక్ష్మీదేవి నివాస స్థానంగా చెబుతారు. అందువలన కలలో ఏనుగు దర్శనం వలన సంపదలు లభిస్తాయని అంటారు. ఏనుగును దర్శించుకోవడం వలన దారిద్ర్యం .. దుఃఖం దూరమవుతాయని జ్యోతిశాస్త్ర నిపుణులు చెబుతున్నారు.

**3 / 5**

కలలో ఏనుగు కనిపించటం వల్ల వారి జీవితంలో శుభఫలితాలు కలుగుతాయని అంటున్నారు. వారికి జీవితలో అదృష్టం, ఐశ్వర్యం చేకూరతాయని నమ్ముతారు. అంతేకాదు.. ఏనుగును గజరాజు అంటారు. ఆ సాక్ష్యాత్తు ఆ వినాయకుడి ముఖం కూడా ఏనుగు. అందుకే కలలో ఏనుగు కనిపిస్తే అదృష్టంగా చెబుతారు. కలలో ఏనుగు కనిపించటం వల్ల వారి జీవితంలో శుభఫలితాలు కలుగుతాయని అంటున్నారు. వారికి జీవితలో అదృష్టం, ఐశ్వర్యం చేకూరతాయని నమ్ముతారు. అంతేకాదు.. ఏనుగును గజరాజు అంటారు. ఆ సాక్ష్యాత్తు ఆ వినాయకుడి ముఖం కూడా ఏనుగు. అందుకే కలలో ఏనుగు కనిపిస్తే అదృష్టంగా చెబుతారు.

**4 / 5**

అంతేకాదు.. ఆయా పుణ్య క్షేత్రాల్లో గజ వాహనంగా ఏనుగులు భగవంతుడి సేవలో తరిస్తుంటాయి. గజ ముఖంతోనే వినాయకుడు తొలి పూజలు అందుకుంటూ ఉంటాడు .. అందరి విఘ్నాలను తొలగిస్తూ ఉంటాడు. అలాంటి ఏనుగును కలలోనే కాదు .. బయట చూసినా ఆ ఇంటిల్లిపాదికి మంచి జరుగుతుందని నమ్ముతారు. అంతేకాదు.. ఆయా పుణ్య క్షేత్రాల్లో గజ వాహనంగా ఏనుగులు భగవంతుడి సేవలో తరిస్తుంటాయి. గజ ముఖంతోనే వినాయకుడు తొలి పూజలు అందుకుంటూ ఉంటాడు .. అందరి విఘ్నాలను తొలగిస్తూ ఉంటాడు. అలాంటి ఏనుగును కలలోనే కాదు .. బయట చూసినా ఆ ఇంటిల్లిపాదికి మంచి జరుగుతుందని నమ్ముతారు.వామ్మో.. ఏనుగు కలలో కనిపించిందా..? త్వరలో మీకు జరిగేది ఇదేనట..!

# యంగ్ ఎంట్రప్రెన్యూర్స్ సమ్మిట్

### చిన్న స్టార్టప్‌లు కోట్లు ఎలా సంపాదిస్తున్నాయి

హైదరాబాద్ వేదికగా 'యంగ్ ఎంట్రప్రెన్యూర్స్ సమ్మిట్ 2026'కు రంగం సిద్ధమైంది. ఏప్రిల్ 10 నుంచి ఐటీ హబ్ నడిబొడ్డున ఉన్న హైటెక్స్‌లో ఈ భారీ ఈవెంట్ ప్రారంభం కానుంది. ముఖ్యంగా చిన్న చిన్న పనులతో మొదలుపెట్టి, వాటిని భారీ బిజినెస్‌లుగా మార్చిన తెలుగు ఫౌండర్లపై ఈ సదస్సు ప్రధానంగా దృష్టి సారించనుంది. తమ స్టార్టప్‌లను ఎలా డెవలప్ చేశారో, ఆ సక్సెస్ సీక్రెట్స్‌ను వీరు వేలాది మంది యువ క్రియేటర్లతో పంచుకోనున్నారు.ఈ సమ్మిట్‌లో పాల్గొనే చాలామంది స్పీకర్లు కేవలం పది వేల రూపాయల పెట్టుబడితోనే తమ ప్రయాణాన్ని మొదలుపెట్టారు. నేడు కోట్లాది రూపాయల వార్షిక టర్నోవర్‌తో సత్తా చాటుతున్నారు. స్థిరమైన ఉద్యోగాలను వదిలేసి ఫుల్ టైమ్ బిజినెస్‌లోకి ఎలా వచ్చారు? రిస్క్ మేనేజ్‌మెంట్ చేస్తూ బ్రాండ్‌ను ఎలా బిల్డ్ చేయాలి? అనే అంశాలే ఈ సదస్సులో హైలైట్‌గా నిలవనున్నాయి.హైదరాబాద్ యంగ్ ఎంట్రప్రెన్యూర్స్ సమ్మిట్ 2026: సక్సెస్ స్టోరీలే హైలైట్‌తొలిరోజు ముగ్గురు ప్రముఖ తెలుగు ఫౌండర్లు తమ అనుభవాలను పంచుకోనున్నారు. వరంగల్‌లో ఒక చిన్న వంటింటి నుంచి మొదలైన ఫుడ్ వెంచర్ నుంచి.. తెలుగు రాష్ట్రాల్లో విస్తరించిన లాజిస్టిక్స్ ప్లాట్‌ఫామ్ వరకు ఎన్నో ఆసక్తికర విషయాలు ఇక్కడ చర్చకు రానున్నాయి. చిన్నగా మొదలుపెట్టి మార్కెట్‌లో ఎంత వేగంగా సక్సెస్ కావచ్చో వీరి కథలు నిరూపిస్తున్నాయి.

| ఫౌండర్ నేపథ్యం | ప్రారంభ పెట్టుబడి | ప్రస్తుత పరిస్థితి |
|---|---|---|
| వరంగల్ ఫుడీ | =o 15,000 | 50+ అవుట్‌లెట్లు |
| వైజాగ్ టెక్కీ | =o 50,000 | సిరీస్ ఫండింగ్ |
| హైదరాబాద్ మేకర్ బూట్‌స్ట్రాప్ | = 10 జతీ రెవెన్యూ | |

మూడు రోజుల పాటు జరిగే ఈ ఈవెంట్‌లో ఫండ్ రైజింగ్, డిజిటల్ మార్కెటింగ్ స్ట్రాటజీలపై ప్రత్యేక వర్క్‌షాప్‌లు ఉంటాయి. భారీ బడ్జెట్ లేకుండానే మొదటి వెయ్యి మంది కస్టమర్లను ఎలా సంపాదించారో ఫౌండర్లు వివరిస్తారు. సాఫ్ట్‌వేర్ ఉద్యోగాలు వదిలి సొంతంగా ఏదైనా చేయాలనుకునే వారికి ఈ సెషన్స్ ఎంతో ఉపయోగపడతాయి. టీమ్ బిల్డింగ్, ఇన్వెస్ట్‌మెంట్స్ వంటి అంశాలపై ఇక్కడ ప్రాక్టికల్ టిప్స్



లభిస్తాయి.యంగ్ ఎంట్రప్రెన్యూర్స్ సమ్మిట్: యువతకు ఉపయోగపడే స్కిల్స్‌ఈ సమ్మిట్ కోసం రిజిస్ట్రేషన్లు ఇప్పటికే ప్రారంభమయ్యాయి. అఫీషియల్ వెబ్‌సైట్ ద్వారా టికెట్లు బుక్ చేసుకోవచ్చు. నెట్‌వర్కింగ్ జోన్స్, టెక్నికల్ హ్యాకథాన్ సెషన్లలో పాల్గొనే అవకాశం ఉంటుంది. అలాగే లోకల్ స్టార్టప్‌ల కోసం హైటెక్స్‌లో భారీ ఎగ్జిబిషన్ కూడా ఏర్పాటు చేస్తున్నారు. రీజినల్ మార్కెట్‌పై పట్టున్న మెంటర్లను కలిసేందుకు ఇది ఒక అద్భుతమైన అవకాశం.ఏప్రిల్ 12న టాప్ ఇన్నోవేటర్ల కోసం నిర్వహించే గాలా ఈవెంట్‌తో ఈ సదస్సు ముగుస్తుంది. తెలుగు రాష్ట్రాల్లో స్టార్టప్ కల్చర్‌ను ఈ సమ్మిట్ కొత్త పుంతలు తొక్కించనుంది. తమ కలలను నిజం చేసుకోవాలనుకునే యువ పారిశ్రామికవేత్తలు ఈ అవకాశాన్ని అస్సలు మిస్ కావద్దు. హైదరాబాద్‌లో మూడు రోజుల పాటు జరిగే ఈ నాలెడ్జ్ షేరింగ్ ఈవెంట్ కోసం సిద్ధంగా ఉండండి.

# బెంగళూరు సబర్బన్ రైలు ఆగిందా

### ఐటీ ఉద్యోగులకు షాకింగ్ వార్త

బెంగళూరులో ప్రతిష్టాత్మకంగా చేపట్టిన 148 కిలోమీటర్ల సబర్బన్ రైలు ప్రాజెక్టుకు కొత్త చిక్కులు వచ్చి పడ్డాయి. భూ బదిలీ ప్రక్రియలో జరుగుతున్న ఆకస్మిక జాప్యం వల్ల 2026 నాటికి ఈ ప్రాజెక్టు పూర్తి కావడం కష్టంగా కనిపిస్తోంది. కే-రైడ్ అధికారులకు అందాల్సిన కీలక భూభాగాలు ఇంకా పెండింగ్‌లోనే ఉన్నాయి. ముఖ్యంగా వైట్‌ఫీల్డ్, సర్జాపూర్ వంటి ఐటీ కారిడార్లలో ప్రయాణించే వారికి ఇది పెద్ద ఎదురుదెబ్బ. దీంతో అటు ప్రయాణికులు, ఇటు రియల్ ఎస్టేట్ ఇన్వెస్టర్లు తీవ్ర ఆందోళన చెందుతున్నారు.ప్రస్తుతం హెబ్బాల్ నుంచి యలహంక వరకు, అలాగే అంతర్జాతీయ విమానాశ్రయానికి వెళ్లే దేవనహళ్లి రూట్‌లో పనులు నిలిచిపోయాయి. భారీ నిర్మాణాల కోసం ఈ జోన్లలో కే-రైడ్ అధికారులకు ఇంకా కొన్ని ఎకరాల భూమి అందాల్సి ఉంది. భూమి చేతికి రాకపోతే నిర్ణీత షెడ్యూల్ ప్రకారం పిల్లర్ల నిర్మాణం సాధ్యం కాదు. ఈ జాప్యం వల్ల రైలు పనులతో పాటు స్థానిక రోడ్డు పనులు,



ఇతర అభివృద్ధి ప్రాజెక్టులు కూడా ఆగిపోయాయి.సబర్బన్ రైలు ఆలస్యం.. రియల్ ఎస్టేట్ మార్కెట్‌పై ఎలాంటి ప్రభావంసర్జాపూర్, కేఆర్ పురం ప్రాంతాల్లోని ప్రాపర్టీ మార్కెట్‌పై ఈ ప్రభావం స్పష్టంగా కనిపిస్తోంది. ఇక్కడ అద్దెలు త్వరలోనే భారీగా మారే అవకాశం ఉందని రియల్ ఎస్టేట్ నిపుణులు అంచనా వేస్తున్నారు. 2026 నాటికి రైలు సౌకర్యం వస్తుందన్న ఆశతో చాలా మంది ఈ ప్రాంతాల్లో ఇళ్లు కొనుగోలు చేశారు. ఇప్పుడు ప్రాజెక్టు గనుక ఆలస్యమైతే, అపార్ట్‌మెంట్ల రీసేల్ విలువ పెరగకుండా నిలిచిపోయే ప్రమాదం ఉంది. వేల సంఖ్యలో ఐటీ ఉద్యోగులకు ఆఫీస్ ప్రయాణం మళ్లీ పెద్ద తలనొప్పిగా మారనుంది.ప్రభావిత కారిడార్ ప్రస్తుత పరిస్థితిప్రయాణికులపై ప్రభావంహెబ్బాల్ - యలహంక
భూ బదిలీ పెండింగ్‌అద్దెలు పెరిగే ముప్పుఆర్ పురం-వైట్‌ఫీల్డ్
క్లియరెన్స్ దశలో..ఆఫీస్ ప్రయాణంలో జాప్యంసర్జాపూర్ బెల్ట్ సర్వే జరుగుతోంది రీసేల్ ధరల్లో స్తబ్దత భూసేకరణ ప్రక్రియను వేగవంతం చేయాలని రాష్ట్ర ప్రభుత్వం అధికారులపై ఒత్తిడి తెస్తోంది. వచ్చే త్రైమాసికం నాటికి పరిపాలనాపరమైన చిక్కులన్నీ తొలగిపోతాయని కే-రైడ్ అధికారులు ఆశాభావం వ్యక్తం చేస్తున్నారు. ప్రాజెక్టు అనుకున్న సమయానికి పట్టాలెక్కాలంటే తక్షణ చర్యలు తప్పనిసరి. అప్పటివరకు బెంగళూరు వాసుల సాఫీ ప్రయాణం కలగానే మిగిలిపోయేలా ఉంది. ఈ సమస్యకు త్వరగా పరిష్కారం దొరుకుతుందని నగరవాసులు కోరుకుంటున్నారు.

# ఒరాకిల్ ఎందుకు ఇన్ని వేల మందిని తీసేస్తోంది

### లోపల జరుగుతోంది ఇదే!

ప్రముఖ గ్లోబల్ టెక్ దిగ్గజం ఒరాకిల్ నుండి వస్తున్న తాజా వార్తలు ఐటీ రంగాన్ని వణికించివేస్తున్నాయి. ప్రపంచవ్యాప్తంగా సుమారు 10,000 నుండి 30,000 మంది ఉద్యోగులను తొలగించాలని కంపెనీ నిర్ణయించగా, అందులో అత్యధికంగా ప్రభావితమైన దేశాల్లో భారత్ ఒకటి. సుమారు 12,000 మంది భారతీయ ఉద్యోగులు ఈ లేఆఫ్స్ వల్ల తమ ఉపాధిని కోల్పోయినట్లు అంచనా. క్లౌడ్, హెల్త్‌కేర్, సేల్స్ , నెట్‌సూట్ వంటి కీలక విభాగాల్లో ఈ కోతలు జరగడం గమనార్హం. అసలు ఇంత పెద్ద కంపెనీ, ఇంతమందిని ఎందుకు తొలగిస్తోంది? దీని వెనుక ఉన్న ఆర్థిక సమీకరణాలేంటి? అన్నది ఇప్పుడు ఆసక్తికరంగా మారింది.ఏఐ కోసం భారీ పందెం.. ఉద్యోగులపై భారం!ఒరాకిల్ తీసుకున్న ఈ కఠిన నిర్ణయం వెనుక కృత్రిమ మేధ మౌలిక సదుపాయాల కోసం చేస్తున్న భారీ పెట్టుబడులు ఉన్నాయి. 2025లో ఒరాకిల్, ఓపెన్ ఏఐ సంస్థతో దాదాపు 300 బిలియన్ డాలర్ల విలువైన క్లౌడ్ కంప్యూటింగ్ ఒప్పందాన్ని కుదుర్చుకుంది. చాట్ జీపీటీ వంటి అడ్వాన్స్‌డ్ ఏఐ సిస్టమ్స్ కోసం భారీ డేటా సెంటర్లను నిర్మించడమే ఈ ఒప్పందం లక్ష్యం. అయితే, ఈ వేగవంతమైన విస్తరణ కోసం ఒరాకిల్ దాదాపు 100 బిలియన్ డాలర్ల పైగా అప్పులు చేయాల్సి వచ్చింది. దీనివల్ల కంపెనీ ఫ్రీ క్యాష్ ఫ్లో దెబ్బతింది.ఖర్చులను అదుపులోకి తెచ్చుకోవడానికి ఒరాకిల్ ఇప్పుడు తన సిబ్బందిని తగ్గించుకుంటోంది. ఈ శ్రీఖఎశీటటం ద్వారా కంపెనీ దాదాపు 8 నుండి 10 బిలియన్ డాలర్లను ఆదా చేయాలని భావిస్తోంది. ఈ మిగిలిన నిధులను ఏఐ ప్రాజెక్టుల కోసం మళ్లించనుంది. విచిత్రమేమిటంటే, ఏఐ టూల్స్ సహాయంతోనే తక్కువ మంది టీమ్‌లతో ఎక్కువ పని చేయవచ్చని ఒరాకిల్ భావిస్తోంది. అంటే, టెక్నాలజీ పెరుగుదల మనుషుల అవసరాన్ని తగ్గిస్తోందన్నమాట.ఇండియాలో సెవెరెన్స్ ప్యాకేజీ ఎలా




ఉందిఉద్యోగం కోల్పోయిన వారికి ఇచ్చే పరిహారం లేదా సెవెరెన్స్ ప్యాకేజీపై బెంగళూరులోని ఒరాకిల్ ఇండియా డెవలప్‌మెంట్ సెంటర్ ఉద్యోగులు సోషల్ మీడియాలో (ముఖ్యంగా రెడ్డిట్) కొన్ని వివరాలను పంచుకున్నారు. దీని ప్రకారం..సర్వీస్ ఆధారిత పే: పని చేసిన ప్రతి ఏడాదికి 15 రోజుల బేసిక్ శాలరీ.ఎక్స్ గ్రేషియా: ప్రతి ఏడాదికి అదనంగా మరో 15 రోజుల శాలరీతో పాటు, ఫిక్స్‌డ్ అమౌంట్‌గా రెండు నెలల జీతం.గార్డెనింగ్ లీవ్: ఒక నెల రోజుల పాటు పని చేయాల్సిన అవసరం లేకుండానే ఇచ్చే జీతం.లీవ్ ఎన్‌క్యాష్‌మెంట్: వాడుకోని సెలవులకు ఇచ్చే నగదు , దాదాపు రూ. 20,000 వరకు ఇన్సూరెన్స్ బెనిఫిట్.మొత్తంగా చూస్తే ఒరాకిల్ తీసుకున్న ఈ నిర్ణయం కేవలం ఒక కంపెనీకి మాత్రమే పరిమితం కాదు. మొత్తం టెక్ పరిశ్రమ ఇప్పుడు ఏఐ వైపు అడుగులు వేస్తోంది. భారీ పెట్టుబడులు అవసరమైనప్పుడు కంపెనీలు మొదట చేసే పని మానవ వనరుల కోత. ఒకప్పుడు లక్షల్లో జీతాలు ఇచ్చి తీసుకున్న కంపెనీలే, ఇప్పుడు టెక్నాలజీ సాకుతో వేల మందిని ఇంటికి పంపిస్తున్నాయి. ఐటీ ఉద్యోగులు కేవలం కోడింగ్ మీదనే కాకుండా, మారుతున్న టెక్నాలజీకి అనుగుణంగా తమను తాము అప్‌డేట్ చేసుకోవాల్సిన అవసరాన్ని ఈ లేఆఫ్స్ మరోసారి గుర్తుచేస్తున్నాయి.

# ఇకపై టోల్ ప్లాజాలు క్యాష్ లెస్

### ఏప్రిల్ 10 నుంచి అంతా డిజిటల్‌లోనే!

### టోల్ వ్యవస్థను పూర్తిగా డిజిటల్‌గా మార్చే ఉద్దేశంతో ఈ నిర్ణయం

### ఏప్రిల్ 10 నుంచి టోల్ బూత్‌ల వద్ద నగదు చెల్లింపులను స్వీకరించబోమని ఉత్తర్వులు జారీ

జాతీయ రహదారులపై ప్రయాణించే వారికి అలర్ట్! టోల్ ప్లాజాల వద్ద నగదుతో చెల్లింపులు చేస్తున్నారా ఇకపై టోల్‌ప్లాజాలో నగదు తీసుకోరు. టోల్ ప్లాజాల వద్ద నగదు చెల్లింపులను పూర్తిగా నిలిపివేస్తున్నట్లు రహదారి రవాణా, రహదారుల మంత్రిత్వ శాఖ వెల్లడించింది. ఏప్రిల్ 10 నుంచి టోల్ బూత్‌ల వద్ద నగదు చెల్లింపులను స్వీకరించబోమని ఉత్తర్వులు జారీ చేసింది. ఫీజు చెల్లింపులకు పూర్తిగా డిజిటల్ లావాదేవీలను మాత్రమే ఉపయోగించాలని భారత జాతీయ రహదారుల ప్రాధికార సంస్థ కు చెందిన ఒక సీనియర్ అధికారి సూచించారు. టోల్‌ప్లాజాల వద్ద రద్దీని తగ్గించడం, ప్రయాణ సమయాన్ని ఆదాచేయడం, రుసుముల వసూళ్లలో పారదర్శకత కోసం ఈ నిర్ణయం తీసుకున్నట్లు వివరించారు."ఒక వాహనం సరైన ఫాస్టాగ్ లేకుండా టోల్ ప్లాజాలోకి ప్రవేశించిన సందర్భాల్లో వినియోగదారులు ఇప్పటికే ద్వారా రుసుము చెల్లించవచ్చు. అయితే, ఆ వాహన వర్గానికి వర్తించే సాధారణ రుసుము కంటే 1.25 రెట్లు అధిక మొత్తాన్ని చెల్లించాల్సి ఉంటుంది. ఒకవేళ వాహన యజమాని లేదా డ్రైవర్ ఈ నియమం




కింద నిర్దేశించిన పద్ధతిలో రుసుము చెల్లించడానికి అంగీకరించకపోతే, అటువంటి వాహనంపై నియమం 14 ప్రకారం తగిన చర్యలు తీసుకుంటారు.టోల్ వసూలుకు ఫాస్టాగ్ విధానంగా కొనసాగుతుందని, సరైన ఫాస్టాగ్ లేకుండా వచ్చే వాహనాలకు ప్రత్యామ్నాయ చెల్లింపు మార్గంగా ఉపయోగపడుతుంది."భారత రహదారి రవాణా, రహదారుల మంత్రిత్వ శాఖటోల్ వ్యవస్థను పూర్తిగా డిజిటల్‌గా మార్చే ఉద్దేశంతో ఈ నిర్ణయంకాగా, టోల్ చెల్లింపుల్లో చాలా వరకు ఫాస్టాగ్ ద్వారానే జరుగుతున్నాయి. దాదాపు 98 శాతం లావాదేవీలు ఈ రూపంలోనే జరుగుతున్నాయని గణాంకాలు చెబుతున్నాయి. అయితే, ఫాస్టాగ్ లేకపోవడం, పనిచేయకపోవడం వంటి కారణాలతో టోల్‌ప్లాజా వద్దకు వచ్చే వాహనాల నుంచి చెల్లించాల్సిన మొత్తాన్నికి రెండింతల ఫీజును తీసుకుంటున్నారు. అదే యూపీఐ ఆప్షన్ ఎంచుకుంటే 1.25 రెట్లు ఫీజు మాత్రమే వసూలు చేస్తున్నారు. జాతీయ రహదారుల టోల్ వ్యవస్థను పూర్తిగా డిజిటల్‌గా మార్చే ఉద్దేశంతో ఈ నిర్ణయం తీసుకున్నట్లు ఎన్‌హెచ్ఏఐ చెప్పింది.దేశవ్యాప్తంగా 1,150 టోల్‌ప్లాజాలుఇటీవల ఫాస్టాగ్ వార్షిక పాస్ విధానంలో 50 లక్షల మంది చందాదారులు నమోదు చేసుకుని అరుదైన మైలురాయిని కూడా అధిగమించింది. ఈ పాస్ ద్వారా వినియోగదారులు సంవత్సరానికి రూ.3,000 చెల్లించి, గరిష్ఠంగా 200 సార్లు టోల్ ప్లాజాలను దాటి ప్రయాణించవచ్చు. ఆగస్టు 15న ప్రారంభమైనప్పటి నుంచి ఈ పాస్‌ల ద్వారా మొత్తం 26.55 కోట్ల లావాదేవీలు జరిగాయని పేర్కొంది. దేశవ్యాప్తంగా వివిధ జాతీయ రహదారులు, ఎక్స్‌ప్రెస్‌వేలపై 1,150 టోల్‌ప్లాజాలు ఉన్నాయి .టోల్‌ప్లాజాల వద్ద వేచి చూడకుండా త్వరలో కొత్త ఎలక్ట్రానిక్ సిస్టమ్‌అంతకుముందు కొద్ది రోజుల క్రితం జాతీయ రహదారులపై ఉన్న టోల్‌ప్లాజాల వద్ద ఇకపై ఒక్క క్షణం కూడా ఆగాల్సిన అవసరం లేకుండా కొత్త వ్యవస్థను తీసుకువస్తున్నట్లు కేంద్రం ప్రకటించింది. ప్రస్తుతం ఉన్న విధానం తెర మరుగై ఏడాదిలోగా దేశవ్యాప్తంగా అమల్లోకి రానుందని వెల్లడించారు. ప్రస్తుతం 10 ప్రాంతాల్లో ఈ తరహా విధానాన్ని అమలుచేస్తున్నామని చెప్పారు. దాన్ని దేశవ్యాప్తంగా విస్తరించనున్నామని లోక్‌సభలో ప్రశోత్తరాల సమయంలో తెలిపారు. టోల్ ప్లాజాల వద్ద ఫీజు వసూలు చేసేందుకు నేషనల్ ఎలక్ట్రానిక్ టోల్ కలెక్షన్ కార్యక్రమాన్ని నేషనల్ పేమెంట్స్ కార్పొరేషన్ ఆఫ్ ఇండియా తీసుకొచ్చింది. ఇది కూడా ఫాస్టాగ్ ద్వారానే పని చేస్తుంది. అయితే, టోల్‌ప్లాజా మీదుగా వెళ్లినప్పుడు వాహనం ఆపాల్సిన అవసరం లేకుండానే యూజర్ బ్యాంక్ అకౌంట్ నుంచి ఫీజు ఆటోమేటిక్‌గా కట్ అవుతుంది.

# బెంగళూరుకు బిగ్ షాక్

### మంగళూరుకు వెళ్లిపోతున్న ఐటీ కంపెనీలు

### భారత సిలికాన్ బీచ్‌గా కొత్త నేమ్



12 సంవత్సరాలుగా సింగపూర్‌లో పనిచేస్తున్న ఇంజనీర్ ఆదిత్య జీవితంలో ఒక కీలక మలుపు చోటు చేసుకుంది. అమెరికాకు చెందిన ప్రముఖ ఆడియో సొల్యూషన్స్ సంస్థ దీశీంవ ్రాతీశీటవంంఱశీఅఖ్రీ అతనికి ఒక ప్రత్యేక బాధ్యతను అప్పగించింది. అదేంటంటే పూర్తిగా కొత్త ఉత్పత్తి శ్రేణిని మొదటి నుంచి నిర్మించడమే కాకుండా.. అమెరికా వెలుపల కంపెనీ స్థాపించే తొలి యూనిట్‌కు సరైన స్థలాన్ని ఎంపిక చేయడం. మొదట కంపెనీ సూచన ఏంటంటే బెంగళూరు. కానీ ఆదిత్యకు అక్కడి వాస్తవ పరిస్థితులు బాగా తెలుసు. తీవ్రమైన ట్రాఫిక్, పెరుగుతున్న జీవన వ్యయం, అధిక ఉద్యోగ మార్పిడులు వంటి అంశాలు దీర్ఘకాలిక పనులకు అడ్డంకిగా మారతాయని ఆయన నమ్మారు. అందుకే ఆయన ఒక భిన్నమైన ప్రతిపాదన చేశారు. కర్ణాటక తీరంలోని మంగళూరు గురించి చెప్పాడు. సాంప్రదాయంగా మంగళూరు ఆర్థిక వ్యవస్థ శుద్ధి కర్మాగారాలు, షిప్పింగ్, మత్స్యకార రంగం, వ్యవసాయం చుట్టూ తిరిగింది. కానీ ఉడిపి జిల్లా కర్కల సమీపంలో పెరిగిన ఆదిత్యకు ఈ ప్రాంతంలోని ప్రతిభ, జీవన నాణ్యత, ప్రశాంత వాతావరణం మీద పూర్తి నమ్మకం ఉంది. తక్కువ ట్రాఫిక్, శుభ్రమైన గాలి, సమతుల్య జీవితం.. ఇవన్నీ ఐటీ నిపుణులను ఆకర్షించే అంశాలుగా నమ్మాడు. నవంబర్ 2024లో లింక్డ్ఇన్ ద్వారా నియామక ప్రక్రియ ప్రారంభమైంది. మంగళూరు, ఉడిపి ప్రాంతానికి చెందిన కానీ ఇతర నగరాల్లో పనిచేస్తున్న నిపుణులను ప్రత్యేకంగా సంప్రదించారు. ఫలితం ఆశ్చర్యకరంగా వచ్చింది. కుటుంబానికి దగ్గరగా ఉండే అవకాశం, కొత్త ఉత్పత్తిని మొదటి నుంచీ నిర్మించే ఛాన్స్, మంచి జీతం ఇలా ఇవన్నీ వారిని ఆకర్షించాయి. బెంగళూరు ట్రాఫిక్ కష్టాలకు చెక్..ఇకపై నిమిషాల్లోనే ఆఫీసుకు.. రూ. 120 కోట్లతో బెల్లందూర్ మెట్రోస్టేషన్ రెడీ.. జనవరి 2025 నాటికి ఆదిత్య భారత్‌లో బోస్ ప్రొఫెషనల్ రెండో ఉద్యోగిని నియమించారు. అదే సంవత్సరం చివరికి బృందం 50 మందికి చేరింది. నేడు ఈ బృందం మంగళూరులోని కొట్టారా చౌక్‌లో ఉన్న ఆధునిక కార్యాలయం నుంచి అమెరికా మార్కెట్ కోసం కీలక సాఫ్ట్‌వేర్‌ను అభివృద్ధి చేస్తోంది. బోస్ ప్రొఫెషనల్ ఒక్కటే కాదు. ఇటీవలి సంవత్సరాల్లో మంగళూరు, ఉడిపి, దక్షిణ కన్నడ జిల్లాల్లో వందలాది ఐటీ కంపెనీలు కార్యకలాపాలు ప్రారంభించాయి. గత రెండు సంవత్సరాల్లో ఈ ప్రాంత ఐటీ ఆదాయం రూ.3,200 కోట్ల నుంచి దాదాపు రూ.5,000 కోట్లకు చేరుకుంది. ఇందులో సుమారు రూ.3,000 కోట్లు నిపుణుల జీతాల రూపంలో స్థానిక ఆర్థిక వ్యవస్థలోకి ప్రవహిస్తున్నాయి. 2034 నాటికి ఈ ప్రాంత ఐటీ ఆదాయాన్ని రూ.45,000 కోట్లకు చేర్చాలని, ఉద్యోగులను 50 వేల నుంచి 2 లక్షలకు పెంచాలని లక్ష్యంగా పెట్టుకున్నారు. గత మూడేళ్లలోనే దాదాపు 100 మిలియన్ డాలర్ల విలువైన గ్లోబల్ కొనుగోళ్లు జరగడం ఇక్కడి టెక్నాలజీ నాణ్యతకు నిదర్శనం. తక్కువ ఆఫీస్ అద్దెలు, చౌకైన గృహాలు, సరసమైన విద్య, 15 నిమిషాల నగరం'గా పేరొందిన ప్రయాణ సౌలభ్యం.. ఇవన్నీ మంగళూరును ప్రత్యామ్నాయంగా నిలబెడుతున్నాయి. బెంగళూరులో జరిగిన తప్పులను పునరావృతం కాకుండా నియంత్రిత అభివృద్ధి జరగాలని స్థానిక వ్యవస్థాపకులు కోరుతున్నారు. ఒకప్పుడు ఉద్యోగాల కోసం బయటకు వెళ్లిన యువత ఇప్పుడు తిరిగి స్వస్థలానికి వస్తోంది. ఈ మార్పే మంగళూరు-ఉడిపి తీరాన్ని నిజమైన భారతదేశ సిలికాన్ బీచ్ గా మార్చుతోంది. డిస్క్లైమర్: ఈ వెబ్‌సైట్‌లోని అభిప్రాయాలు, సూచనలు పూర్తిగా వ్యక్తిగత విశ్లేషకులు లేదా ఇతర సంస్థలవి మాత్రమే. ఇవి అధికారిక అభిప్రాయాలు కాదని గమనించగలరు.మేము ఈ విషయం యొక్క ఖచ్చితత్వం, సమగ్రత లేదా విశ్వసనీయతపై ఎటువంటి హామీ ఇవ్వడం కాని, అనుమతించడం కాని బాధ్యత వహించడం జరగదు. మేము ఎలాంటి పెట్టుబడి సలహా ఇవ్వము. అలాగే ఎటువంటి సెక్యూరిటీ కొనుగోలు లేదా అమ్మకాలు ప్రోత్సహించము. ఈ వెబ్‌సైట్‌లోని కథనం పూర్తిగా సమాచారం, విద్యా ప్రయోజనాల కోసమే అందించబడుతుంది. మీరు ఏదైనా పెట్టుబడి నిర్ణయం తీసుకునే ముందు, లైసెన్స్ పొందిన ఆర్థిక సలహాదారుల సహాయం తీసుకోండి. ఈ కథనాన్ని కేవలం సమాచారంగా మాత్రమే పరిగణించండి.

# క్రెడిట్ కార్డ్ వాడుతున్నారా

### ఏప్రిల్ 1 లోపు ఈ మార్పులు తెలుసుకోకపోతే ఇబ్బందే




ఈ రోజుల్లో టీ కప్పు దగ్గర నుండి విమాన టిక్కెట్ల వరకు ప్రతిదానికీ క్రెడిట్ కార్డు వాడటం సర్వసాధారణం అయిపోయింది. అయితే ఈ వాడకం పెరిగే కొద్దీ పన్ను అధికారులు కూడా తమ నిఘాను పెంచుతున్నారు. ప్రతిపాదిత ఆదాయపు పన్ను నిబంధనలు 2026 ప్రకారం ఏప్రిల్ 1 నుండి క్రెడిట్ కార్డ్ వినియోగదారులపై కొన్ని కొత్త నిబంధనలు అమలు కానున్నాయి. ఈ మార్పులు మీ ఆర్థిక లావాదేవీలపై ఎలాంటి ప్రభావం చూపుతాయో ఇప్పుడు వివరంగా తెలుసుకుందాం. పాన్ కార్డ్ తప్పనిసరి ఇకపై కొత్తగా క్రెడిట్ కార్డ్ కోసం దరఖాస్తు చేసుకోవాలంటే 'పాన్' కార్డ్ తప్పనిసరి. కొత్త నిబంధనల ప్రకారం, పాన్ వివరాలు ఇవ్వకుండా బ్యాంకులు ఏ అప్లికేషన్‌ను ప్రాసెస్ చేయవు. క్రెడిట్ కార్డ్ ఖర్చులను పన్ను వ్యవస్థతో అనుసంధానించడానికి , నకిలీ ఖాతాలను అరికట్టడానికి ప్రభుత్వం ఈ నిర్ణయం తీసుకుంది. భారీ లావాదేవీలపై ఐటీ శాఖ నిఘా ఒక ఆర్థిక సంవత్సరంలో మీరు క్రెడిట్ కార్డ్ ద్వారా రూ. 10 లక్షలు లేదా అంతకంటే ఎక్కువ నగదు రహిత చెల్లింపులు చేస్తే.. ఆ వివరాలను బ్యాంకులు నేరుగా ఆదాయపు పన్ను శాఖకు నివేదిస్తాయి. అలాగే రూ. 1 లక్ష లేదా అంతకంటే ఎక్కువ నగదు రూపంలో క్రెడిట్ కార్డ్ బిల్లు చెల్లిస్తే కూడా ఐటీ శాఖకు సమాచారం వెళ్తుంది. మీ ఆదాయానికి, ఖర్చులకు పొంతన లేకపోతే నోటీసులు వచ్చే అవకాశం ఉంది. క్రెడిట్ కార్డ్ తో ఆదాయపు పన్ను చెల్లింపు పన్ను చెల్లింపుదారులకు ఇది ఒక శుభవార్త. త్వరలో మీరు మీ ఆదాయపు పన్నును కూడా క్రెడిట్ కార్డు ద్వారా చెల్లించే అవకాశం కలగనుంది. ప్రస్తుతం నెట్ బ్యాంకింగ్ లేదా డెబిట్ కార్డులకే పరిమితమైన ఈ సౌకర్యం క్రెడిట్ కార్డ్ వినియోగదారులకు మరింత వెసులుబాటును ఇస్తుంది. అయితే, దీనిపై పడే వడ్డీ రేట్లు , ప్రాసెసింగ్ ఫీజులను గమనించుకోవడం ముఖ్యం. కంపెనీ క్రెడిట్ కార్డుల వినియోగం ఉద్యోగులకు కంపెనీలు ఇచ్చే క్రెడిట్ కార్డుల విషయంలో కూడా నిబంధనలు కఠినతరం కానున్నాయి. ఆ కార్డ్ ద్వారా చేసే ఖర్చులను వ్యక్తిగత ప్రయోజనాలుగా పరిగణించి పన్ను విధించే అవకాశం ఉంది. అయితే, ఆ ఖర్చు కేవలం కంపెనీ పనుల కోసమే అని సరైన ఆధారాలు , సర్టిఫికేషన్ చూపిస్తే పన్ను మినహాయింపు పొందవచ్చు. అడ్రస్ ప్రూఫ్ గా క్రెడిట్ కార్డ్ స్టేట్‌మెంట్ పాన్ కార్డ్ దరఖాస్తు చేసుకునే వారికి ఇది సులభతరమైన మార్పు. గత మూడు నెలల్లో జారీ చేసిన క్రెడిట్ కార్డ్ స్టేట్‌మెంట్‌ను ఇకపై చెల్లుబాటు అయ్యే చిరునామా ధృవీకరణ పత్రం గా అంగీకరిస్తారు. దీనివల్ల డాక్యుమెంటేషన్ ప్రక్రియ మరింత సులభం అవుతుంది. ఈ నిబంధనలు ప్రస్తుతానికి డ్రాఫ్ట్ రూపంలో ఉన్నాయి. ప్రజల అభిప్రాయాల తర్వాత ఏప్రిల్ 1 నుండి అధికారికంగా అమల్లోకి రానున్నాయి. కాబట్టి క్రెడిట్ కార్డ్ వాడేటప్పుడు కాస్త జాగ్రత్తగా నిబంధనలకు లోబడి వ్యవహరించడం ఉత్తమం.



## ఒంటికన్ను రాక్షసుడితో మెగా పోరాటం?

అగ్ర హీరో చిరంజీవి నుంచి రానున్న 'విశ్వంభర' సినిమా గురించి ఓ ఆసక్తికరమైన విషయం వెలుగు చూసింది. సోషియో ఫాంటసీ అద్భుతంగా తెరకెక్కుతున్న ఈ చిత్రంలో ఒంటికన్ను రాక్షసుడితో చిరంజీవి చేసే యుద్ధం హైలైట్‌గా ఉంటుందట. ఈ యాక్షన్ ఎపిసోడ్‌ని హాలీవుడ్ స్థాయిలో రూపొందించారని ఇన్‌సైడ్ టాక్. ఈ సినిమాలోని ప్రధాన ఆకర్షణలో ఈ ఎపిసోడ్ ఒకటని తెలుస్తున్నది. నిజానికి ఈ సినిమా ఈ సమ్మర్‌లోనే విడుదల కావాలి. కానీ తాజాగా అందుతున్న సమాచారం ప్రకారం సమ్మర్ రేస్ నుంచి కూడా ఈ సినిమా తప్పుకున్నదని తెలుస్తున్నది. సీజీ వర్క్ బ్యాలన్స్ ఉండటం వల్ల ఇంకాస్త ఆలస్యం అయ్యే అవకాశం ఉందని సమాచారం. త్రిష కథానాయికగా నటిస్తున్న ఈ చిత్రానికి మల్లిడి వశిష్ట దర్శకుడు. సంగీతం: ఎం.ఎం.కీరవాణి, నిర్మాతలు: విక్రమ్, వంశీ, ప్రమోద్, నిర్మాణం: యూవీ క్రియేషన్స్.

## నన్ను, నా హీరోయిన్‌ను దారుణంగా ట్రోల్స్ చేస్తున్నారు

విఘ్నేశ్ శివన్ దర్శకత్వంలో తెరకెక్కిన లేటెస్ట్ చిత్రం 'ఒఎఐ'. ప్రదీప్ రంగనాథన్, కృతీ శెట్టి జంటగా నటించిన ఈ మూవీ ఏప్రిల్ 10 న గ్రాండ్ థియేట్రికల్ రిలీజ్‌కు సిద్ధం అవుతున్నది. ఇక విడుదల సమయం దగ్గర పడుతున్న క్రమంలో ప్రమోషన్స్‌లో బిజీగా ఉన్నారు చిత్ర బృందం. ఈ క్రమంలోనే ప్రీ రిలీజ్ ఈవెంట్‌లో భాగంగా విఘ్నేశ్ శివన్ ప్రొఫెనల్ లైఫ్‌తో పాటు పర్సనల్ లైఫ్‌పై కూడా ఆసక్తికర కామెంట్స్ చేశారు. 'టాప్ లీగ్ డైరెక్టర్‌గా, ప్రతి హీరోకు ఫస్ట్ ఆప్షన్‌గా మారడం నా అతి పెద్ద కల. దాని కోసం నేను నా 100% ఎఫర్ట్ పెడుతున్నాను. మ్యూజిక్ విషయంలో అనిరుధ్ రవిచందర్ అందరికీ ఫస్ట్ ఛాయిస్ అయినట్టు, హీరోయిన్ విషయంలో నయనతారా టాప్‌లో ఉన్నట్టు, డైరెక్టర్స్‌లో ఎస్ఎస్ రాజమౌళి, ప్రశాంత్ నీల్, సందీప్ రెడ్డి వంగా లాంటి వారు తమ పీక్‌లో ఉన్నట్టు ఒక రోజు నేను కూడా ఆ స్థాయికి చేరుకుంటానని నమ్మకం ఉంది' అని తెలిపారు. అలాగే పర్సనల్ లైఫ్‌పై మాట్లాడుతూ.. 'మన పర్సనల్ ఫొటోలను సోషల్ మీడియాలో షేర్ చేస్తే ఏం వస్తుందని కొందరు ప్రశ్నిస్తుంటారు.





## ఆ హీరోయిన్‌పై వస్తున్న వార్తలపై క్లారిటీ ఇచ్చిన అనిల్ రావిపూడి

వరుస బ్లాక్ బస్టర్ హిట్స్‌తో ఇండిస్ట్రీలో సక్సెస్‌ఫుల్ డైరెక్టర్‌గా దూసుకుపోతున్నాడు అనిల్ రావిపూడి. దీంతో ఆయన నుంచి వచ్చే సినిమాల కోసం ఆడియన్స్ ఈగర్‌గా వెయిట్ చేస్తున్నారు. ఈ ఇయర్ మెగాస్టార్ చిరంజీవి మన శంకర వర ప్రసాద్ గారు చిత్రంతో ప్రేక్షకులను పలకరించిన ఈయన.. ఇప్పుడు మల్టీ స్టారర్ తెరకెక్కించే పనిలో ఉన్నాడు. ఈ మేరకు విక్టరీ వెంకటేష్, కళ్యాణ్ రామ్ హీరోలుగా ఒక క్లీన్, టిపికల్ అనిల్ ఎంటర్‌టైన్మెంట్‌ను సిద్ధం చేస్తున్నాడు. ఈ కలయికలో సినిమా ప్రకటించినప్పటి నుంచే ఈ ప్రాజెక్టుపై పాజిటివ్ బజ్ క్రియేట్ అయ్యింది. అంతే కాకుండా ఇందులో నటించే హీరోయిన్స్‌పై ఏదో ఒక న్యూస్ నెట్టింట చక్కర్లు కొడుతూనే ఉంది. ఇందులో భాగంగానే కళ్యాణ్ రామ్ సరసన యంగ్ బ్యూటీ కృతీ శెట్టి హీరోయిన్‌గా నటించబోతున్నట్లు వార్తలు వస్తున్న విషయం తెలిసిందే. దీనిపై తాజాగా క్లారిటీ ఇచ్చేశాడు డైరెక్టర్. తాజాగా ఒఎఐ ప్రమోషన్స్‌లో పాల్గొన్న ఈ డైరెక్టర్ కృతీ శెట్టిని ఉద్దేశించి మాట్లాడుతూ.. 'త్వరలో మనం సెట్‌లో కలుద్దాం. ఎలాగో దీనిపై అఫీషియల్ అనౌన్స్‌మెంట్ ఇవ్వా?ల్సిన అవసరం లేదు. ఇప్పటికే మనవాళ్లు రాసేశారు' అంటూ చెప్పుకొచ్చాడు. అంటే అనిల్ ప్రాజెక్టులో కృతి భాగం అయినట్లు చెప్పకనే చెప్పేశాడు మన డైరెక్టర్.

## సారా అర్జున్ ఎమోషనల్ పోస్ట్

ఆదిత్య ధర్ దర్శకత్వంలో వచ్చిన 'ధురంధర్ 2' బాక్సాఫీస్ వద్ద బ్లాక్ బస్టర్ హిట్ అందుకుని కలెక్షన్స్‌లో కొత్త రికార్డులు సృష్టిస్తుంది. మార్చి 19న విడుదలైన ఈ చిత్రం తాజాగా భారత బాక్సాఫీస్ వద్ద ?1000 కోట్లు వసూలు చేసిన తొలి బాలీవుడ్ చిత్రంగా చరిత్ర సృష్టించింది. ఈ స్పై యాక్షన్ థ్రిల్లర్‌లో రణ్‌వీర్ సింగ్, సారా అర్జున్ ప్రధాన పాత్రల్లో నటించారు. ఇక ఈ సినిమాపై సక్సెస్‌పై తాజాగా సారా అర్జున్ ఎమోషనల్ నోట్ షేర్ చేసింది. 'నేను ఆదిత్య సార్‌ను మొదటిసారి కలిసినప్పుడు, ఆయన కళ్లలో ఒక ప్రత్యేకమైన మెరుపు కనిపించింది. ఆయన సినిమా కోసం ఏదో అద్భుతం చేస్తారని నాకు అర్థమైంది. ఈ ప్రయాణంలోని ప్రతి అడుగులో నేను ఆ అద్భుతాన్ని గ్రహిస్తూనే ఉన్నాను. అలాగే.. ఈ ప్రయాణంలో మనమందరం గమనించని శక్తులు, ఫ్రేమ్ బయట నిలబడిన అసంఖ్యాకమైన వ్యక్తులు ఈ సక్సెస్‌కు ఒక కారణం. దీంతో పాటు ఈ నౌకకు సారథి అయిన ఆదిత్య ధర్, ఆయన దర్శకత్వ బృందానికి, ఈ కలను ఇంత అద్భుతంగా తెరపైకి తీసుకురావడానికి అవిశ్రాంతంగా పనిచేసిన వారికి, మేము వెలుగులో నిలబడటానికి తుఫానులను తట్టుకున్న నిర్మాతలకు, నిర్మాణ బృందానికి అందరికి ఈ సక్సెస్ అంకితం. ఇంతటి ఆదరణ ఇస్తున్న ప్రేక్షకులకు ప్రత్యేక ధన్యవాదాలు' అంటూ తెలిపింది సారా.



## ఇకపై సింగిల్‌గానే ఉంటా!

ప్రేమ, పెళ్లి విషయాల్లో తన అభిప్రాయాలను నిర్మొహమాటంగా వ్యక్తం చేస్తుంటుంది అగ్ర కథానాయిక శృతిహాసన్. గతంలో డూడుల్ ఆర్టిస్టు శంతను హజారికాతో సుదీర్ఘ ప్రేమాయణం నడిపిందీ భామ. వారిద్దరూ పెళ్లిపీటలెక్కబోతున్నారనే వార్తలు కూడా వచ్చాయి. అయితే అనంతర పరిణామాల్లో ఈ జంట విడిపోయారు. ఈ నేపథ్యంలో ప్రస్తుతం నటనపై దృష్టి పెట్టింది శృతిహాసన్. సెలెక్టివ్‌గా సినిమాల్ని ఎంచుకుంటున్నది. తాజా ఇంటర్వ్యూలో ఆమె తన బ్రేకప్ స్టోరీని పంచుకుంది. తాను ఇప్పటివరకు ఆరుసార్లు విఫల ప్రేమ అనుభవాల్ని చవిచూశానని, వాటివల్ల మానసిక సంఘర్షణకు లోనయ్యానని చెప్పింది. ప్రస్తుతం సినిమాలే ప్రపంచంగా ప్రశాంత జీవితం గడుపుతున్నానని, ఇక మీదట తాను ఒంటరిగానే ఉంటానని శృతిహాసన్ తెలిపింది. ప్రస్తుతం ఆమె మాటలు సోషల్‌మీడియాలో వైరల్‌గా మారాయి.





## ఆ హీరోను చూస్తే.. నాకు చాలా అసూయగా ఉండేది

కోలీవుడ్ స్టార్ హీరో విశాల్ ఇటీవల ఒక కార్యక్రమంలో పాల్గొని తోటి నటుడు ప్రశాంత్ ఎదుగుదలపై ఆసక్తికర వ్యాఖ్యలు చేశారు. "నేను ఇటీవల ఆంధ్రప్రదేశ్ వెళ్ళాను. అక్కడ ఒక చిన్న పల్లెటూరిలో 'యూత్' మూవీ పోస్టర్ చూశాను. ఒక తమిళ సినిమాకు తెలుగులో కూడా ఇంతటి ఆదరణ లభించడం, అక్కడి యువత ఆ చిత్రాన్ని అంతలా ఓన్ చేసుకోవడం చూసి నాకు చాలా గర్వంగా అనిపించింది. దీనికి జీవీ ఒక ముఖ్య ఆధారం. మన సినిమాలు భాషా సరిహద్దులు దాటి వెళ్లడం నిజంగా గొప్ప విషయం" అని సంతోషం వ్యక్తం చేశారు. అదే సమయంలో ఒకప్పటి స్టార్ హీరో ప్రశాంత్ గురించి విశాల్ తన పాత జ్ఞాపకాలను గుర్తు చేసుకున్నారు. "నిజం చెప్పాలంటే, అప్పట్లో నాకు ప్రశాంత్ అంటే చాలా అసూయగా ఉండేది. మా చుట్టూ ఉన్న అమ్మాయిలందరూ అతన్ని ఒక రేంజ్‌లో ఆరాధించేవారు. అతనికి ఉన్న ఫాలోయింగ్ చూసి ముచ్చటగా అనిపించేది. అప్పట్లో ప్రశాంత్‌కు వరుసగా అవకాశాలు వచ్చేవి, పైగా ఆయన వరుసగా సిల్వర్ జూబ్లీ ఘనవిజయం సాధించిన చిత్రాలను అందించారు" అని విశాల్ పేర్కొన్నారు. తన సినీ ప్రయాణం గురించి చెబుతూ.. "ప్రశాంత్ చూడటానికి చాలా అందంగా ఉండేవాడు, అందుకే అతనికి త్వరగా అవకాశాలు వచ్చాయి. కానీ నా రంగు వల్ల నాకు అవకాశాలు రావడానికి చాలా సమయం పట్టింది. చాలా కాలం వేచి చూడాల్సి వచ్చింది" అని విశాల్ తన మనసులోని మాట బయటపెట్టారు. ప్రస్తుతం యువత సినిమాల పట్ల చూపిస్తున్న ఉత్సాహం చూస్తుంటే చాలా ఆనందంగా ఉందని విశాల్ అన్నారు.

The Publisher, Editor seggem kiran kumar 8-6-128/m,TKR collage road , Nandanavanam colony, kharmanghat,Rangareddy, Telangana - 500079.
mail : vaarthasandhya@gmail.com, www.vaarthasandhya.com epaper.vaarthasandhya.com. Cell : 73961 22101 , 99517 51662.